

నవతెలంగాణ

నల్లగొండ, సూర్యాపేట యాదాద్రిభువనగిరి

1

శనివారం 05ఆగస్టు 2023

కష్టపడి పనిచేస్తేనే గుర్తింపు

నవతెలంగాణ-నాగారం

కష్టపడి పనిచేసిన ఉద్యోగికి ఎల్లప్పుడూ గుర్తింపు లభిస్తుందని ఎంపీపీ కూరంమణివెంకన్న అన్నారు.శుక్రవారం నాగారం మండలకేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్ ఆత్మీయ వేడుకల్లో మాట్లాడారు.మరింత ఉన్నతపదవులు పొంది ప్రజలకు మరింత సేవ చేయాలని భగవంతుని కోరుకుంటున్నట్టు తెలిపారు.మండలంలోని అన్ని శాఖల అధికారులతో సమన్వయంతో ఉండి అభివృద్ధి పథం వైపు నడిపించిందేకు కృషి చేసినందుకు ప్రత్యేకకృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీఓ శోభారాణి, ఎస్సై ముత్తయ్య, ఏవో గణేష్ ,బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు కళ్లెట్లపల్లి ఉప్పలయ్య, రైతు సమన్వయసమితి మండల కోఆర్డినేటర్ గుండగాని అంబయ్యగౌడ్ పాల్గొన్నారు.

ఏఎన్ఎంల అరెస్టు

నవతెలంగాణ-మునగాల

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అసెంబ్లీ ముట్టడికి తరలివెళ్తున్న ఏఎన్ఎంలను శుక్రవారం పోలీసులు అరెస్టు చేశారు.అరెస్టుల ఎ నిరసిస్తూ స్టేషన్ ముందు ఏఎన్ఎంలు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయపరమైన హక్కులను కల్పించి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.రాష్ట్రవ్యాప్తంగా కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎంలు అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న తమను పోలీసులు అరెస్టు చేయడం అమానుషమన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు సంగెపుసుచరిత, బెజవాడ నర్సమ్మ, అనంతుల లలిత, భానుమతి, పద్మ, తదితరులు పాల్గొన్నారు.



చందనపల్లి గ్రామానికి చెందిన ఓ రైతు ఐదెకరాల ఆయిల్ ఫామ్ తోటను సాగు చేస్తున్నాడు. ఇప్పటివరకు ఆ తోట సాగుకు భారీగా ఖర్చు పెట్టడమే తప్ప.. నయా పైసా ఆదాయం తీసుకోలేదు. సరికదా వచ్చిన దిగుబడిని అమ్ముకోవడం గగనంగా మారుతోంది. పైగా పక్క రాష్ట్రమైన ఏపీలో ఒక్క గెల బరువు 30 నుంచి 35 కిలోలు ఉంటుండగా, మన దగ్గర మాత్రం 15 కేజీల నుంచి 20 కేజీలకు మించడం లేదు.దీంతో చేసేదేం లేక తన ఐదెకరాల ఆయిల్ ఫామ్‌ను పూర్తిగా తొలగించేశాడు.ఆయిల్ ఫామ్ సాగు కంటే వరి సాగు వంద రెట్లు బెటర్ అంటూ వాపోతున్నాడు.

- దిగుబడిలో భారీ తేడాలు
- గెల 15కిలోలు మించి రాట్లే
- టన్ను ధర రూ.15వేల లోపే
- కొరవడిన అధికారుల గైడెన్స్

ఆయిల్ ఫామ్... గిట్టుబాటు కావట్లే

నవతెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అందుకోసం రైతాంగానికి రాయితీలు అందిస్తూ సాగు వైపు తీసుకెళ్తోంది. రైతులు సైతం మొదట్లో ఆయిల్ ఫామ్ సాగుకు మొగ్గు చూపారు. కానీ తీరా పంట చేతికొచ్చాక.. ఎక్కడ విక్రయించాలో.. ఎక్కడ మార్కెటింగ్ అవకాశాలు ఉన్నాయి..?, పంటకు తెగుళ్ల సోకితే.. ఏం మందులు వాడాలి..?.. అసలు ఆయిల్ ఫామ్‌కు ఏ సమయంలో ఎందులు కొట్టాలి.? తదితర వివరాలపై రైతాంగానికి అవగాహన కల్పించే నాథుడే లేకుండాపోయారు. సూర్యాపేట, నల్లగొండ జిల్లా సాగు బాధ్యతలు ఓ ప్రైవేటు కంపెనీకి అప్పగించగా, రైతాంగానికి వారు పెద్దగా సహరించడం లేదనే ఆరోపణలు లేకపోలేదు.

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సాగు వివరాలు..

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నల్లగొండ, సూర్యాపేట జిల్లాలో రుచిసోయా పతాంజలి సంస్థ సాగు బాధ్యతలు చూస్తోంది. యాదాద్రిభువనగిరి జిల్లాలో మాత్రం ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ సాగు బాధ్యతలను చూస్తోంది. అయితే నల్లగొండ, సూర్యాపేట జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న రైతాంగానికి సాగుపట్ల టెక్నికల్ సలహాలు ఇచ్చేవారు లేకపోవడంతో క్షేత్రస్థాయిలో తీవ్ర ఇబ్బందులు పడాల్సివస్తోంది. ఇకపోతే నల్లగొండ జిల్లాలో 4947 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేస్తుండగా, ప్రస్తుతం 662 ఎకరాల్లో దిగుబడులు వస్తున్నాయి. సూర్యాపేట జిల్లాలో 2450 ఎకరాల్లో సాగు చేస్తుండగా, 220 ఎకరాల్లో దిగుబడులు వస్తుండగా, యాదాద్రిభువనగిరి జిల్లాలో 2203 ఎకరాల్లో సాగు చేస్తుండగా, ఇప్పటివరకు దిగుబడులు మొదలుకాలేదు.

టన్ను ధర రూ.15వేలకు మించట్లే..

ఆయిల్ ఫామ్ సాగు పట్ల రాష్ట్ర ప్రభుత్వం మంచి రెస్పాన్స్ తీసుకొచ్చింది. నాలుగేండ్లు కష్టపడి సాగు చేస్తే ఐదో ఏడాది నుంచి ఎకరాకు రూ.లక్ష ఆదాయం పొందోచ్చని చెప్పింది. తీరా నాలుగేండ్లు కష్టపడి పంట దిగుబడులు చేతికొచ్చే సమయంలో పెట్టిన పెట్టుబడి సైతం రాక రైతాంగం నేల చూపులు చూస్తోంది. గతేడాది మే నెలలో ఆయిల్ ఫామ్ టన్ను గెల ధర రూ.23వేల పైచిలుకు పలికింది. కానీ ఈ ఏడాది మే నెలలో మాత్రం రూ.13వేలకు పడిపోయింది. తాజాగా టన్ను గెల ధర కేవలం రూ.12వేలకు పడిపోవడం గమనార్హం. నిజానికి ఈ ఆయిల్ ఫామ్ ధరలు క్రూడ్ ఆయిల్ ధరలను బట్టి ఎప్పటికప్పుడు మారుతుంటాయి. దీనివల్ల ఆయిల్ గెలలకు ఒక స్థిరమైన ధర అంటూ లేకుండాపోయింది.

గిట్టుబాటు కాక.. పీకేస్తుండ్రు

నల్లగొండ జిల్లాలో ఇప్పటికే ఆయిల్ ఫామ్ దిగుబడులు మొదలయ్యాయి. నాలుగేండ్ల పాటు ఆయిల్ ఫామ్ తోటలను సాగు చేయడానికి ఎకరానికి రూ.లక్షకు పైగానే ఖర్చయ్యింది. కానీ ప్రస్తుతం ఎకరాకు ఏడాదికి రూ.50 వేలు రావట్లేదు. రైతులకు పెట్టిన పెట్టుబడి సైతం సరిగా రావడం లేదు. ఆయిల్ ఫామ్ ధర ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియకపోవడం.. సదరు ప్రయివేటు సంస్థకు తప్ప వేరే చోట ఆయిల్ ఫామ్ గెలలను విక్రయించే అవకాశాలు లేకపోవడం..తదితర కారణాల నేపథ్యంలో రైతులకు ఆయిల్ ఫామ్ సాగు గుదిబండలా మారింది. ఏటికేడు ఆయిల్ ఫామ్ సాగు భారం ఎక్కువవుతుండడం.. అదే సమయంలో గిట్టుబాటు ధర కల్పించే బాధ్యతల నుంచి రాష్ట్ర ప్రభుత్వం తప్పుకోవడంతో రైతులు తిరోగమనంలో పడిపోయారు. ఫలితంగా ఆయిల్ ఫామ్ తోటలను రైతులు పీకేస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆయిల్ ఫామ్ దిగుబడులకు గిట్టుబాటు ధర కల్పించకపోతే తిరిగి సంప్రాదాయ పంటల వైపు మళ్లే అవకాశం లేకపోలేదు.



పనులన్నీ పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధంగా ఉంచాలి

- అర్బన్ పార్క్‌లో విరివిగా మొక్కలు నాటాలి
- నిరాశ్రయులు ఎంతమంది ఉన్నారో నివేదిక ఇవ్వండి
- కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

పట్టణంలో నిర్మాణంలో ఉన్న ఐటీ టవర్ పనులు వేగవంతం చేసి సెప్టెంబర్ రెండవ వారం నాటికి ప్రారంభానికి సిద్ధంగా ఉంచాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ నల్లగొండ మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చర్లపల్లిలోని అర్బన్ పార్కులో విస్తృతంగా మొక్కలు నాటాలన్నారు. ఇరిగేషన్‌శాఖ వారితో చర్చించి నీరు నిలిచే చోట నీటికొలనులాగా ఏర్పాటు చేయాలన్నారు. మర్రిగూడ బైపాస్ జంక్షన్‌ను పరిశీలించి చౌరస్తాలోని పోల్ వద్ద చెడిపోయిన విగ్రహం స్థానంలో కొత్తది ఏర్పాటు చేయాలన్నారు. నిర్మాణంలో ఉన్న ఫ్లై ఓవర్‌కు బడ్జెట్ ఎంత, ఎన్ని రోజులలో ఇది పూర్తవుతుందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఐటీ టవర్ నిర్మాణంలో భాగంగా మౌలిక సదుపాయాల కల్పన కోసం నీటి సౌకర్యం, విద్యుత్తు, ఇంటర్నెట్ కనెక్షన్లను వెంటనే, బస్ బే ఐటీ టవర్‌ను ఆనుకుని పాలి టెక్నిక్ కళాశాల వరకు కెనాల్‌ను సుందరీకరణ చేయాలని సూచించారు. అనంతరం బీట్ మార్కెట్లోని ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్‌ను పరిశీలించి నీటి సదుపాయం, విద్యుత్ సౌకర్యం, మొదలగు మౌలిక సౌకర్యాలు పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా మహిళలకు పురుషులకు వేరువేరుగా టాయిలెట్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. అంతేగాక శిథిలావస్థలో ఉన్న కట్టడాలు గోడలను వెంటనే తొలగించాలన్నారు. జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిలో పురపాలకశాఖ ద్వారా ఏర్పాటు చేసిన పట్టణ నిరాశ్రయుల వసతి కేంద్ర భవనంను కలెక్టర్ తనిఖీ చేశారు. డార్మిటరీ గదులు, టాయి లేట్‌లు పరిశీలించారు. పట్టణంలో నిరాశ్రయులు ఎంత మంది ఉన్నారు. నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ. రమణాచారి, పబ్లిక్ హెల్త్ ఈఈ సత్యనారాయణ, మున్సిపల్ ఇంజనీర్‌లు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ విలీనంపై అసెంబ్లీలో స్పష్టత ఇవ్వాలి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-దేవరకొండ

తెలంగాణ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనంపై అసెంబ్లీలో స్పష్టత ఇవ్వాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి అన్నారు. శుక్రవారం దేవరకొండకు వచ్చిన సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆర్టీసీని విలీనం చేస్తున్నట్లు రాష్ట్ర క్యాబినెట్ చేసిన నిర్ణయాన్ని సీఐటీయూ స్వాగతిస్తుందన్నారు. మంత్రి మండలి తీసుకున్న నిర్ణయాన్ని ఆ సంస్థ ఉద్యోగుల అనుమానాలు నివృత్తి చేయాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏపీఎస్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి సమ్మె సందర్భంగా చేసిన వాక్యాలు మన ముందు ఉన్నాయన్నారు. ఇప్పటికే కార్పొరేట్ ఎలక్ట్రిక్ బస్సులు రూపంలో టీఎస్ఆర్టీసీని పెట్టుబడిదారుల చేతుల్లోకి వెళ్తున్న దశలో కేసీఆర్ తీసుకున్న విలీన నిర్ణయంపై ఉద్యోగుల్లో భిన్న స్వరాలు వినిపిస్తున్నాయని తెలిపారు. రాష్ట్రంలో 43 వేలకుపైగా ఉన్న ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణిస్తుండడాన్ని విలీనంతో ఇప్పుడున్న అనేక కేసులతో ఉద్యోగం కోల్పోయే ప్రమాదం కూడా ఉంటుందని భయం సిబ్బందిలో ఉందన్నారు. దీనిలో ప్రధానంగా ఆర్టీసీ ఉద్యోగులకు రావలసిన 2017, 2021 పిఆర్సిలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. 150 అంశాల ప్రస్తావన పై అసెంబ్లీలో స్పష్టత ఇవ్వాలన్నారు. ప్రభుత్వ విలీనంతో ట్రేడ్ యూనియన్ల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని చెప్పారు. ఆర్టీసీలో ఉన్న సీసీఎస్ సౌకర్యం, ఎస్ఆర్‌బీ, ఎస్‌బీటీ బీమా, అన్లిమిటెడ్ వైద్య సౌకర్యాన్ని కోల్పోయి మూడు లక్షల వరకే వైద్యం ఖర్చులు పరిమితులు ఉన్నాయన్నారు. ఇప్పటికే 14 ,15 గంటల డ్యూటీ కాకుండా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఎనిమిది గంటల పనిని అమలు చేయాలని ఉద్యోగులు కోరుతున్నారని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమాన వేతనాలు ,పెన్షన్స్ సౌకర్యంపై స్పష్టత ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ, జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య, జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సైదమ్మను పరామర్శించిన జూలకంటి

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ పట్టణం శాంతి నగర్‌కు చెందిన అంగన్‌వాడీ ఆయా సైదమ్మ ఇటీవల ప్రమాదవశాత్తు యాక్సిడెంట్‌కు గురై హైదరాబాద్ గాంధీ హాస్పిటల్‌లో అడ్మిట్ అయి చికిత్స తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి శుక్రవారం గాంధీ హాస్పిటల్‌కు వెళ్ళి ఆమెను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. అనంతరం హాస్పిటల్ సూపరింటెండెంట్‌తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. వారి వెంట నాయకులు డీ.వీరోజీ తదితరులు ఉన్నారు.



ఎన్నికలు సజావుగా జరిగేందుకు పటిష్టంగా ఏర్పాట్లు

- అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి

నవతెలంగాణ- ఆలేరుటౌన్

రానున్న ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లు , పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి తెలిపారు. శుక్రవారం ఆలేరు మండల తహసీల్దార్ కార్యాలయంలో ఆలేరు నియోజకవర్గం స్థాయి తహసీల్దారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొబైల్ వాహనాల ద్వారా ఈవీఎం యంత్రాల ద్వారా ఓటు వేసే విధానంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఎన్నికల కమిషన్ నిబంధనలననుసరించి అన్ని పనులు పారదర్శకంగా నిర్వహించనున్నట్టు తెలిపారు. రెండవ ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం ద్వారా ఫామ్ 6,7, 8 దరఖాస్తుల ద్వారా కొత్త ఓటరు నమోదు, తొలగింపులు చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే పోలింగ్ స్టేషన్ల రేషనైలేజేషన్ పై వివరించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఆలేరు ఇన్‌చార్జి తహసీల్దార్ గులాం ఇద్రిస్, తుర్కపల్లి తహసిల్దార్ దేశ్యా, మోటకొండూరు తహసీల్దార్ శాంతి లాల్, ఆత్మకూర్ ఎం. తహసీల్దార్ కనకయ్య, గుండాల తహసీల్దార్ కిరణ్మయి, బొమ్మలరామారం తహసీల్దార్ శ్రీనివాసరావు, రాజపేట తహసీల్దార్ రవికుమార్ పాల్గొన్నారు.

పోచంపల్లి హ్యాండ్లూమ్ పార్క్ రూ.12 .6 కోట్లకుకొనుగోలు

నవతెలంగాణ -భూదాన్‌పోచంపల్లి

మండలంలోని కనుముకుల పరిధిలో పోచంపల్లి హ్యాండ్లూమ్ పార్క్ సుమారు రూ.21 ఎకరాలు విస్తీర్ణంలో ఉన్న ఈ పార్కును బ్యాంకు వేలంలో ప్రభుత్వం రూ.12 60 కోట్లకు సొంతం చేసుకున్నది. గతంలో కేంద్ర ప్రభుత్వం సహకారంతో కనుముకుల ప్రయివేటు పార్కు అప్పుల భారంతో నెలల పాటు మూతబడి ఉండడంతో బ్యాంకులకు రుణం చెల్లించకపోవడంతో ఈ పార్కును బ్యాంకు వారు వేలం వేశారు. రాష్ట్ర ప్రభుత్వం పాల్గొని పోచంపల్లి హ్యాండ్లూమ్ పార్కును కొలుగోలు చేసింది.

మంత్రి కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన పోచంపల్లి చేనేత నాయకులు

పోచంపల్లి హ్యాండ్లూమ్ పార్క్ ను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం పట్ల శుక్రవారం టై అండ్ డై అసోసియేషన్ అధ్యక్షుడు తడక రమేష్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ కు హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హ్యాండ్లూమ్ పార్క్ ద్వారా సుమారు 3000 మంది చేనేత కార్మిక కుటుంబాలకు ఉపాధి కలుగుతుందని తద్వారా కార్మికుల జీవన ప్రమాణాలు ఏర్పడతాయని తెలిపారు.హ్యాండ్లూమ్ పార్క్ యొక్క చేనేత సామగ్రిని పూర్తి స్థాయిలో వినియోగించి కార్పస్ ఫండ్ పెట్టి తద్వారా ప్రత్యేక అధికారి పర్యవేక్షణలో ఉత్పత్తులను కొనసాగించాలని కోరారు.

రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాలను విస్తృతపరచాలి



- కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

నవ తెలంగాణ -భువనగిరి రూరల్

జిల్లాలో రెడ్ క్రాస్ కార్యక్రమాలను విస్తృతపరచాలని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ ప్రతినిధి బృందం కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ కార్యక్రమాల్లో తను పాల్గొంటానని, కార్యక్రమాలు చేసినప్పుడు తనకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అట్టడుగు గ్రామీణ పేద ప్రజలకు సేవా కార్యక్రమాలు అందే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కు జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ జి లక్ష్మీ నరసింహారెడ్డి, రాష్ట్ర ఈసీ మెంబర్ మహేందర్ రెడ్డి, జిల్లా వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ, జిల్లా డైరెక్టర్లు శేక్.హమీద్ పాశ, కే ప్రభాకర్ రెడ్డి, రాంబాయమ్మ, ఎస్ఎన్.చారి, రాజిరెడ్డి, మోత్కూరు మండల కార్యదర్శి మెట్టుమంగేష్ ,ఉపాధ్యక్షుడు ముప్ప వెంకట్రెడ్డి ,ఆత్మకూరు మండల అధ్యక్షుడు పి పూర్ణచందర్ రాజు, జిల్లా యూత్ విభాగం అధ్యక్షుడు బీసుమచ్చగిరి, శివ తదితరులు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

విద్యుత్ షాక్‌తో జూనియర్ లైన్ మెన్ మృతి



- సబ్ స్టేషన్ ముందు మృత దేహంతో ధర్నా



నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర మండలం పర్వేదుల సబ్ స్టేషన్ పరిధిలోని జయరాం తండాలో విధులు నిర్వహిస్తూ జూనియర్ లైన్ మెన్ మృతి చెందిన సంఘటన శుక్రవారం జయరాం తండాలో జరిగింది. స్థానికులు, తెలిపిన వివరాల ప్రకారం త్రిపురాంరం మండలం మాటూరు గ్రామ పంచాయతీ పరిధిలోని దుబ్బ తండాకు చెందిన వాంకుడోతు గోపి నాయక్ (30)పెద్దవూర మండలం పోటీచలిమ సబ్ స్టేషన్‌లో జూనియర్ లైన్ మెన్‌గా గత కొంత కాలంగా విధులు నిర్వహిస్తున్నారు. శుక్రవారం విధులలో భాగంగా జయరాం తండాలో రైతు ట్రాన్స్‌ఫార్మర్‌కు పనులు చేస్తుండగా గోపినాయక్ ఎల్సీ తీసుకున్నారు. జేఎల్ఎం గోపి తాను పనిచేస్తున్న ఫిడర్‌కు ఎల్సీ అడిగితే, అక్కడి ఆపరేటర్ లేక వేరే ఒకరిని ఉంచారు. అతడు తెలవక పోవడంతో ఇంకో ఫిడర్‌కు ఎల్సీ ఇచ్చి గోపి పనిచేస్తున్న ఫీడర్‌కు ఎలసీ ఇవ్వడం మర్చి పోయారు. దీంతో ప్రమాదానికి గురై గోపి కుడి చెయ్యి కాలిపోయి కిందపడి అక్కడి కక్కడే మృతి చెందారు. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం నాగార్జున సాగర్ ఏరియా హాస్పిటల్‌కు తరలించారు. గోపి నాయక్‌కు భార్య, ఒక కుమారుడు, కూతురు ఉన్నారు. దింతో కుటుంబ సభ్యులు పెద్దవూర సబ్ స్టేషన్ ముందు మృత దేహాన్ని ఉంచి కుటుంబ సభ్యులు సాగర్ హైదరాబాద్ జాతీయ రహదారిపై సుమారు గంటసేపు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. రెండు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. ఈ విషయం తెలుసుకున్న ఎస్ఐ అజ్మీరా రమేష్ ట్రాన్స్ కో ఏఈ దాసుకు ఫోన్ చేసి మాట్లాడించారు. కారకులైన వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పడంతో ధర్నా విరమించారు.

వరద బాధితుల సహాయ నిధికి మంచి స్పందన

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్



వరద బాధితుల సహాయ నిధికి మంచి స్పందన వచ్చిందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గసభ్యులు నాగారపు పాండు అన్నారు.శుక్రవారం పార్టీ ఆధ్వర్యంలో స్థానికంగా విరాళాలు సేకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ములుగు ,వరంగల్ తదితర ప్రాంతాల్లో తీవ్రఆస్తి,ప్రాణనష్టం వాటిల్లిందన్నారు.వారిని ఆదుకునేందుకు పార్టీ ఆధ్వర్యంలో బాధితుల సహాయార్థం విరాళాలు సేకరిస్తున్నామన్నారు.సేకరించిన నిధిని బాధితులకు పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట్ రెడ్డి ,దుగ్గి బ్రహ్మం, సిఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, మేళ్లచెరువు, హుజూర్‌నగర్ మండల కార్యదర్శులు వట్టిపు సైదులు, పోసనబోయినహుస్సేన్, చిన్నం వీరమల్లు, పాశం వెంకటనారాయణ, శీలం వెంకన్న, పంగా వెంకటి, ముసిని శంబయ్య తదితరులు పాల్గొన్నారు.



'పినాకిల్'లో అక్షరసేద్యం

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల పట్టణంలోని పినాకిల్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు బంకమన్నుతో తయారు చేసిన భారతదేశ నమూనా (పటాన్ని) దాని నైసర్గిక స్వరూపం విద్యార్థులను, తల్లిదండ్రులను ఆకట్టుకున్నదని పినాకిల్ విద్యాసంస్థ చైర్మెన్ మదార్ తెలిపారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులు స్థానిక చెరువు నుంచి బంకమన్నును సేకరించి వారి సోషల్ స్టడీస్ మొదటి పాఠముకు సంబంధించిన ప్రాజెక్టు వర్క్‌ను నాలుగు రోజులు కష్టపడి భారతదేశ పటం నమూనాను తయారు చేశారని తెలిపారు.నమూనాలో హిమాలయాలు, జీవనదులు, దక్షిణ ప్రాంత నదులు, దక్కన్ పీఠభూములు, థార్‌ఎడారి, తూర్పు, పశ్చిమ కనుమలు, తూర్పు తీర ప్రాంతమైదానాలు,భారత సమాజంలో విభిన్న మతాలు, భాషలు, సంస్కృతులు, సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక భిన్నత్వాన్ని నమూనా పటంలో చూపారు. మన జాతీయజెండా, జాతీయ పండుగలు, జాతీయ గీతం, జాతీయ భాష, సెక్యులర్‌కు అర్థం ఇచ్చేలా విద్యార్థులు భారత దేశ నమూనా పటంలో పొందుపరిచారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో సృజనాత్మకత వెలికితీయడంతో పాటు వారి స్వీయ అభ్యసనం,సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడతాయన్నారు.ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులను, ఉపాధ్యాయులను పినాకిల్ విద్యాసంస్థ చైర్మెన్ మదార్ అభినందించారు.



6న కాంట్రాక్ట్ కార్మికుల సమావేశం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లా కేంద్రంలో వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న కాంటిస్ జేన్సీ, పార్ట్ టైం స్వీపర్లు, ఫుల్ టైం స్వీపర్లు, వాటర్ మెన్లు, డ్రైవర్లు, వాచ్‌మెన్లు అటెండర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, వివిధ రకాల పనులు నిర్వహిస్తున్న ఉద్యోగుల సమావేశం ఆగస్టు 6 ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ పార్కు ఆవరణంలో ఉదయం 10 గంటలకు సమావేశం నిర్వహించనున్నట్టు పార్టు టైం, ఫుల్ టైం, కాంటినెన్సీ, కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగ, కార్మిక సంఘాల కన్వీనర్ జీ.రవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో వేతనాల పెంపు, పర్మినెంట్, ఇతర సమస్యలతో పాటు ఉద్యోగ భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్నట్టు తెలిపారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేస్తున్న ఈ ఉద్యోగులందరూ విధిగా ఈ సమావేశానికి హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

పంటల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

నవతెలంగాణ-దామరచర్ల

రైతులు తాము సాగు చేస్తున్న పంటల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి సుచరిత అన్నారు. మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో వానకాలం సీజన్ పంటల నమోదు ప్రక్రియను శుక్రవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పంటల వివరాలను మీ గ్రామానికి సంబంధించిన వ్యవసాయ విస్తరణ అధికారికి వద్ద తప్పకుండా నమోదు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బీ.కళ్యాణ్ చక్రవర్తి, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రియాంక, రైతులు పాల్గొన్నారు.

ముందే మద్యం దుకాణాల వేలం

- డ్రా ద్వారా రిజర్వేషన్ల కేటాయింపు
- నోటిఫికేషన్ విడుదల చేసిన ఎక్సైజ్‌శాఖ
- తొలిరోజు 10 దరఖాస్తులు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఈ ఏడాది మూడు నెలల ముందుగానే మద్యం దుఖానాల వేలం పూర్తి కానుంది. 2021లో నవంబర్‌లో మద్యం దుకాణాల వేలం రెండు సంవత్సరాల కోసం ప్రక్రియ చేపట్టి పూర్తి చేశారు. డిసెంబర్ ఒకటి నుంచి కొత్త మద్యం పాలసీ ప్రకారం మద్యం దుకాణాలు ప్రారంభమయ్యాయి. ఈసారి మాత్రం ఈ నెలలోనే వేలం ప్రక్రియ పూర్తి చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించి గురువారం ప్రకటన విడుదల చేసింది. శుక్రవారం నుండి ఈ నెల 18 వరకు దరఖాస్తులు తీసుకోనున్నారు. 21న లక్కీ డ్రా ప్రాతిపదికన దరఖాస్తుదారులకు దుకాణాలను కేటాయించాలని నిర్ణయించారు. అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా అంతకుముందే ఈ ప్రక్రియ పూర్తి చేయడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. నల్లగొండ జిల్లాలో 2023 -2025కు సంబంధించి జిల్లాలో ఉన్న 155 మద్య దుకాణాలకు వచ్చిన దరఖాస్తులను లక్కీ డ్రా ప్రాతిపదికన కేటాయించనున్నారు.



జిల్లాలో స్లాబులు.. ఆదాయం...

నల్లగొండ జిల్లాలో మద్యం దుకాణాలకు సంబంధించి మూడు స్లాబ్ లు ఉన్నాయి. 5వేల జనాభా వరకు 50 లక్షల రూపాయలు, 5 నుండి 50 వేల జనాభా వరకు 55 లక్షలు, లక్ష నుండి 5 లక్షల వరకు 65 లక్షల స్లాబ్ విధానం ఉంది. కాగా నల్లగొండ జిల్లాలో గత రెండేళ్లలో స్లాబ్ విధానం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి 88.15 కోట్ల రూపాయల ఆదాయం వచ్చింది. ఇదే కాకుండా గత 2021- 23 సంవత్సరాలకు గాను జిల్లాలో ఉన్న 155 మద్యం దుకాణాలకు 4,079 దరఖాస్తులు రాగా వాటి ద్వారా 81.58 లక్షల రూపాయల ఆదాయం వచ్చింది.

నోటిఫికేషన్ విడుదల

కొత్త మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకునేందుకు జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ శుక్రవారం నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈనెల 18 సాయంత్రం 6 గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. దరఖాస్తులను జిల్లా కేంద్రంలోని రామగిరి లో గల ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయం, మిర్యాలగూడ రోడ్డులోని రాంనగర్‌లో గల ఎక్సైజ్ కార్యాలయం, కమిషనర్ ఎక్సైజ్‌శాఖ నాంపల్లి హైదరాబాద్‌లో దరఖాస్తులను అందజేయాలి. కాగా తొలి రోజు నల్లగొండ జిల్లాకు సంబంధించి 10 దరఖాస్తులు వచ్చాయి. అందులో నల్లగొండ పట్టణం నుండి 6, నాంపల్లి నుండి 3, చండూరు నుండి ఒక దరఖాస్తు వచ్చాయి.

జిల్లాలో రిజర్వేషన్ల వారీగా షాపులు

నల్లగొండ జిల్లాలో మొత్తం 155 మద్యం షాపులు ఉన్నాయి. ఈ షాపులకు సంబంధించి జిల్లా కలెక్టర్ ఆర్వీ.కర్ణన్ గురువారం లక్కీ డ్రా ద్వారా రిజర్వేషన్ల వారీగా షాపులను కేటాయించారు. గీత వృత్తిదారులకు 34 షాపులు, ఎస్సీలకు 14, ఎస్టీలకు 4, కాగా జనరల్ కేటగిరికి 103 షాపులను కేటాయించారు.

డిసెంబర్ 1న మద్యం షాపుల ప్రారంభం

వచ్చిన దరఖాస్తులను ఈనెల 21న జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులో గల లక్ష్మీ గార్డెన్స్‌లో లక్కీ డ్రా ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. టెండర్లు పొందినవారు ఈనెల 21, 22 తేదీలలో మొదటి దశ డబ్బులు చెల్లించాలి. నవంబర్ 30న టెండర్ పొందిన వారికి మద్యం పంపిణీ చేస్తారు. డిసెంబర్ 1న నూతన మద్యం షాపులు ప్రారంభమవుతాయి.

ఆగస్టు 31 వరకు గడువు...

బీ.సంతోష్ (ఎక్సైజ్ సూపరింటెండెంట్, నల్లగొండ)



ఒక వ్యక్తి ఎన్ని షాపులకైనా దరఖాస్తు చేసుకోవచ్చు. ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, రిజర్వేషన్ ఉన్నవాళ్లు కుల ధ్రువీకరణ పత్రాన్ని తప్పనిసరిగా జత చేయాలి. దరఖాస్తు చేసే సమయంలో కుల ధ్రువీకరణ పత్రం లేనట్లయితే ఈనెల 31 వరకు అందజేయవచ్చు. లేనియెడల డ్రాలో ఎంపికైన కూడా వారి ఎంపిక రద్దు చేయబడుతుంది.

కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలి

- ప్రభుత్వం మొండి వైఖరి విడకపోతే సమ్మె ఉధృతం
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-దేవరకొండ



గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి, జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో తెలంగాణ గ్రామ పచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ నియోజకవర్గస్థాయి కార్మిక శిక్షణ తరగతులలో వారు పాల్గొని మాట్లాడారు. జీపీ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని, ఆలోపు పిఆర్సి జీవో 60 ప్రకారం 19 వేల కనీస వేతనం అమలు చేయాలని, సమ్మె చేస్తున్న కార్మికుల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలని, సమస్యలపై అసెంబ్లీలో చర్చించి పరిష్కారానికి ముందుకు రాకపోతే పోరాటం మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య అధ్యక్షతన నిర్వహించి ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు నగంటి నాగరాజు, రైతు సంఘం బిజిలి లింగయ్య, రహీం, మల్ల శీను, నాగరాజు, ఏసోబు, ఉరుకుప్పల పుల్లయ్య, రామాదేవి, నాగటి బాలయ్య, రమణమ్మ, యశోద, సుగుణమ్మా తదితరులు పాల్గొన్నారు.

అందరూ సమన్వయంతో పని చేయాలి

- సీజనల్ వ్యాధుల వ్యాప్తి నివారణకు చర్యలు తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ కర్ణన్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



వైద్యారోగ్యశాఖ, ఐసీడీఎస్ సిబ్బంది, సీడీపీఓలు, సూపర్ వైజర్‌లు, అంగన్‌వాడీ టీచర్‌లు, వర్కర్‌లు, పీహెచ్‌సీ డాక్టర్‌లు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉదయా దిత్య భవన్‌లో వైద్యారోగ్య శాఖ, పీ హెచ్‌సీ డాక్టర్‌లు, అంగన్‌వాడీ, సీడీపీఓలు, సూపర్వైజర్‌లతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డెంగ్యూ కేసులు గురించి తెలుసుకున్నారు. డెంగ్యూ వచ్చిన వెంటనే వారికి చికిత్స అందించడమే కాక డెంగ్యూ కేస్ వచ్చిన ఇంటి పరిసరాలలోని 100 గృహాల వరకు డెంగ్యూ నివారణ, దోమల లార్వా నియంత్రణకు అంటి లార్వా ఆపరేషన్ (స్ప్రేయింగ్, ఫాగింగ్, నీటి నిల్వ లేకుండా స్థానిక పంచాయతీ, మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో వైద్య ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్ అంగన్‌వాడి సిబ్బంది చర్యలు చేపట్టాలన్నారు. డెంగ్యూ నిర్ధారణ అయితే ప్రకటించకుండా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలోని టీ హబ్‌కి పంపి డెంగ్యూ పాజిటివ్ నిర్ధారణ అయితేనే పాజిటివ్‌గా ప్రకటించాలన్నారు. ప్రయివేట్ డయాగ్న స్టిక్ సెంటర్‌లు కూడా డెంగ్యూ నిర్ధారణ అయితే ప్రకటించ వద్దని, టీ హబ్‌కు శాంపిల్ పంపించాలని, టీ హబ్‌లో నిర్ధారణ అయితే ప్రకటించాలని సూచించారు. డెంగ్యూ వ్యాధి నిర్ధారణకు ప్రత్యేకంగా 24 గంటలు పని చేసేలా ల్యాబ్ ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డయాగ్న స్టిక్ సెంటర్‌లతో సమావేశం ఏర్పాటు చేసి తెలుపాలని చెప్పారు. ఆరోగ్య మహిళా కేంద్రాల్లో మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించే కార్యక్రమం దేశంలో ఎక్కడ లేదని, ఆరు నియోజక వర్గాల్లో ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళా కేంద్రాల మహిళా, ఉద్యోగులు, మహిళలు ఆరోగ్య పరీక్షలు చేసుకొనే విధంగా ఐసీడీఎస్ సూపర్ వైజర్‌లు, అంగన్‌వాడీ కార్యకర్త, ఐకెపి మహిళలు అవగాహన కలిగించాలన్నారు. వైద్య కళాశాలలో రెండు ఆపరేషన్ థియేటర్ కొత్తగా రెండు వర్క్ స్టేషన్ లకు నిధులు మంజూరు చేయాలని కోరగా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. వైద్య కళాశాలలో అవసరమైన సదుపాయాలకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్, డీసీహెచ్‌ఎస్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్‌లు చర్చించి ప్రతిపాదనలు అందజేయాలని సూచించారు. వైద్యారోగ్య శాఖ, ఏరియా ఆస్పత్రులు, మెడికల్ కాలేజీ అన్ని వైద్యారోగ్య కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. అనంతరం తల్లిపాల వారోత్సవాల పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండల్‌రావు, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ లచ్చునాయక్, జిల్లా మహిళా, శిశు సంక్షేమశాఖ, వయో వృద్ధుల, వికాలంగులశాఖ సంక్షేమశాఖ అధికారిణి కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణే లక్ష్యంగా స్పెషల్ డ్రైవ్‌లు

- ఎస్పీ అపూర్వరావు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అనేక సందర్భాలలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న క్రమంలో జిల్లా వ్యాప్తంగా క్రమం తప్పకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తూ మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి చాలనాలు విధించడంతో పాటు కోర్టులో హాజరు పరుస్తున్నట్లు జిల్లా ఎస్పీ అపూర్వరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూలై నెలలో జిల్లా వ్యాప్తంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ 507 మంది పట్టుబడగా వీరిని కోర్టులో హాజరుపరచగా ఆరుగురికి ఒక రోజు, ఒక్కరికి రెండు రోజులు, మరో ఆరుగురికి మూడు రోజులు, ఒక్కరికి నాలుగు రోజుల జైలు శిక్ష జరిమానా వేస్తూ కోర్టు తీర్పు ఇచ్చినట్లు తెలిపారు. మిగిలిన వ్యక్తులకు జరిమానా విధించారని వివరించారు. ఈ నెల ఇప్పటి వరకు మొత్తం 1,317 డీడీ కేసుల నమోదు కాగా 6,26,706 రూపాయల జరిమాన విధించారని పేర్కొన్నారు. రోడ్డు నియమాలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలని కోరారు.



ఆదేశాలను వెనక్కి తీసుకోవాలి

నవతెలంగాణ-దేవరకొండ

విద్యాసంస్థల్లోకి విద్యార్థి సంఘాలు, మీడియా, రావొద్దని నోటిసులు జారీ చేసిన విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన ఇచ్చిన ఆదేశాలను వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మండల విద్యాశాఖ అధికారికి వినతి పత్రం అందజేశారు. రాష్ట్రంలో విద్యాసంవత్సరం ప్రారంభమయ్యి నెల రోజులు గడుస్తున్నా ఇప్పటికీ యూనిఫామ్ ఇవ్వలేదని ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగె వెంకటేష్ అన్నారు. పాఠశాలలోకి విద్యార్థి సంఘాలను రావొద్దని ఆంక్షలు పెట్టడం సమంజసం కాదన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రామావత్ లక్ష్మణ్, దేవరకొండ మండలం కుర్ర రాహుల్, మూడవత్ వినోదు, శ్రవణ్, చందు తదితరులు పాల్గొన్నారు.

అంగడి స్థలం లేక రోడ్డెక్కుతున్న జీవాలు

- జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



నార్కట్‌పల్లి గొర్రెల మేకల అంగడి పరిస్థితి అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్లున్నదని, అంగడి స్థలం లేక రోడ్డు మీద గొర్రె, జీవాలు క్రయ, విక్రయాలు జరుగుతున్నాయని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య అన్నారు. జీఎంపీఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న అంగళ్ల సర్వే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని జీవాల అంగడిని సందర్శించి జీవాల అమ్మకం కొనుగోళ్లలో అంగడిలో ఎదురవుతున్న సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నార్కట్‌పల్లి అంగడికి ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి కూడా గొర్రెల కాపర్లు, వ్యాపారులు వచ్చి సుమారుగా 5వేల నుండి 10 వేల జీవాల వరకు క్రయ విక్రయాలను నిర్వహించగలిగిన సామర్థ్యం గల నార్కట్‌పల్లి అంగడిలో జీవాలకు సరిపడా స్థలాన్ని కేటాయించడంలో స్థానిక గ్రామపంచాయతీ నిర్లక్ష్యం వల్ల ఆ నిర్వహణ స్థలమంతా వివిధ కార్యాలయాల పేరుతో ఆక్రమణలకు గురవుతుందన్నారు. జీవాల పెంపకం దారులు ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రతి అంగడికి 50 వేల నుండి లక్ష రూపాయల వరకు రాదారి పేరుతో చెల్లిస్తున్నారన్నారు. గ్రామపంచాయతీకి అంగడి వేలం పాట ద్వారా సంవత్సరానికి 41 లక్షల రూపాయలు ఆదాయం వస్తున్నప్పటికీ అక్కడ కనీస సౌకర్యాలను కల్పించడం లేదని, తక్షణమే ప్రభుత్వం నార్కట్‌పల్లి అంగడి అభివృద్ధి కోసం తగిన నిధులు కేటాయించి ఐదు ఎకరాల స్థలం తోపాటు జీవాల పెంపకం దారులు, వ్యాపారులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా చూడాలని, అన్ని వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోజీఎంపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు రెమడాల ఆనంద్, రామలింగయ్య, ఐలయ్య, మల్లేష్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



నకిరేకల్‌లో ప్రారంభమైన గడపగడపకు కాంగ్రెస్

నవతెలంగాణ-నకిరేకల్

కాంగ్రెస్ పార్టీ హామీలు ప్రగతికి సోపానాలు అంటూ టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ శుక్రవారం నకిరేకల్ పట్టణంలోని ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గ్యారెంటీగా అమలు చేయబోయే పథకాల కరపత్రాన్ని ఇంటింటికి పంపిణీ చేస్తూ స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి సమస్యను తన ఇంటి సమస్యలాగే భావించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మెన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొబ్బల నరసింహారెడ్డి, నాయకులు చెరుపల్లి సైదులు, గురుమూర్తి, పశుపతి, రఘుపతి, మన్సూరు, దీకొండ శ్రీను, మేడిపల్లి జగన్, పద్మ మరియమ్మ, తదితరులు పాల్గొన్నారు.

'అక్రమ కేసులపై పోరాడుతాం'

నవతెలంగాణ-మిర్యాలగూడ



అధికార పార్టీ చేస్తున్న ఆగడాల వలన కాంగ్రెస్ పార్టీ వెనకడుగు వేసేది లేదని, వారు పెట్టించే అక్రమ కేసులను ధైర్యంగా పోరాడి ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటామని మున్సిపల్ ఫ్లోర్ లీడర్, కాంగ్రెస్ నాయకులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మండలంలోని తక్కెళ్ళపాడు గ్రామంలో నాణ్యత కలిగిన అంగన్‌వాడీ కేంద్రం భవనాన్ని కూల్చి అదే స్థలంలో వైద్య ఆరోగ్య కేంద్రాన్ని నిర్మించాలనుకుంటున్న అధికార పార్టీకి సంబంధించిన సర్పంచ్ చౌగాని బిక్షంను ప్రశ్నించిన మాజీ సర్పంచ్ గుండు నరేందర్‌గౌడ్‌పై దాడి చేయడమే కాకుండా, పోలీస్ స్టేషన్‌లో అక్రమ కేసును బనయించడాన్ని నిరసిస్తూ తక్కెళ్లపాడులోని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 70 మంది పిల్లలు కలిగిన అంగన్వాడి భవనాన్ని ఎలాంటి ప్రత్యామ్యాయం చూపకుండా నిర్దాక్షిణ్యంగా కూల్చాలనుకోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. మంచి స్థితిలో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని కూల్చడం వల్ల అందులో ఉన్న విద్యార్థులు ఎక్కడ చదువుకోవాలని ప్రశ్నించారు. దీనిని ప్రశ్నించేందుకు వెళ్లిన గుండు నరేందర్ గౌడ్ పై అమానుషంగా దాడి చేయడమే కాకుండా తప్పుడు కేసులు బనాయించారని ఆరోపించారు. నరేందర్ గౌడ్ పోలీస్ స్టేషన్‌కి వెళ్తే అతని ఫిర్యాదును తీసుకోకుండా అతన్ని స్టేషన్లోనే కూర్చోవాలని బెదిరించడంతో భయపడి పోలీస్ స్టేషన్లో తనకు పోలీసుల నుండి ప్రాణహాని ఉందని ఊహించి అక్కడి నుండి కనిపించకుండా పోయాడని పేర్కొన్నారు. రాత్రి వరకు నరేందర్ గౌడ్ ఇంటికి చేరుకోకపోవడంతో భయాందోళన గురైన కుటుంబ సభ్యులు తమకు సమాచారం అందిస్తే వారిని పరామర్శించడం కోసం వచ్చినట్లు తెలిపారు. అధికార పార్టీ అక్రమాలు ప్రజలు భరించే ఓపిక పోయిందని రానున్న ఎన్నికల్లో వారికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఆయన వెంట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దామోడబోయిన అర్జున్ సిద్దు నాయక్, వెంకన్న, చిలుకూరి బాలు తదితరులు ఉన్నారు.

6న ఆర్.కృష్ణయ్య రాక

నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు కృషి చేసిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా మిర్యాలగూడలో 6వ తేదీన జయశంకర్ సార్ విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ చేయడానికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య హాజరవుతున్నట్టు బీసీ యువజన సంఘం అధ్యక్షులు తిరుమలగిరి అశోక్ తెలిపారు. శుక్రవారం స్థానికంగా ఆ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత జయంతి రోజున ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానని చెప్పిన బీఎల్ఆర్ మాట ప్రకారం ఏర్పాటు చేసినందుకు వారికి బీసీ సంఘాల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ విగ్రహావిష్కరణకు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంఘాలతోపాటు పార్టీలకు అతీతంగా అందరూ హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొదిళ్ల శ్రీనివాస్, తమ్మడబోయిన అర్జున్, వెంకటేష్‌గౌడ్, ఆర్లపూడి శ్రీను, చిలకల మురళి, పల్ల వెంకన్న, బెజ్జం సాయి, రహమాన్ ఖాన్, సైదా నాయక్, రమేష్, రాంబాబు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

'అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం'

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

కరోనా కష్టకాలంలో ప్రజల ప్రాణాలు నిలపటానికి ఏఎన్ఎంలు ప్రాణాలను ఎదురొడ్డి కష్టపడితే తెలంగాణ ప్రభుత్వం అరెస్టులను బహుమానంగా ఇచ్చిందని, ఈ అరెస్టులను ఖడిస్తున్నట్టు ఏఐటీయూసీ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రెండవ ఏఎన్ఎం లందరినీ భేషరతుగా రెగ్యులేషన్ చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శాంతియుతంగా చేస్తున్న అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళుతున్న వారిని తెల్లవారుజామునే అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ తరలించటం దారుణమని తెలిపారు.

స్కూల్ స్వీపర్లకు కనీస వేతనమివ్వాలి

- మద్దతు తెలిపిన చోల్లేటి ప్రభాకర్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



నేటి నుండి రోజువారీగా నిరసన కార్యక్రమాలు

జిల్లా పరిషత్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ స్వీపర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని రిటైర్డ్ ఐఏఎస్, ప్రజాస్వామ్యం ఫోరం అధ్యక్షులు చోల్లేటి ప్రభాకర్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా పరిషత్ కార్యాలయం ముందు జరుగుతున్న నిరవధిక సమ్మె 40వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ప్రభాకర్, సత్తయ్య మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులు అనుసరించి స్వీపర్లకు జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. నేడు ఉదయం బడి గంటలతో గడియారం సెంటర్‌లో రోడ్లు ఊడ్చడం కార్యక్రమంతో ప్రారంభం కానుంది. ఆగస్టు 6 ఆదివారం ప్రజా ప్రతినిధులకు వినతిపత్రం అందజేయడం. 7 న జిల్లా పరిషత్ ముట్టడి, 8న భిక్షాటన, 9న కలెక్టరేట్ ఎదుట ధర్నా, 10 న ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా, 11న అర్ధనగ్న ప్రదర్శన, 12 న ఉరితాళ్లతో నిరసన, 13 న వంటి కాలు పై నిరసన, 14 న గడ్డి తింటు నిరసన, ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మాకు లేదా స్వాతంత్రం ఎన్నాళ్ళి వెట్టి చాకిరి, పర్మినెంట్ చేయండి ఉద్యోగ భద్రత కల్పించండి అని ఫ్లే కార్డులతో పెద్ద గడియారం సెంటర్లో మానవ హారం తదితర కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే అధికారులను ప్రజా ప్రతినిధులను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ స్కూల్ స్విపర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా అధ్యక్షులు పనస నరసింహగౌడ్, ఉపాధ్యక్షులు పీ.ఎల్లయ్య, ఎండీ.సత్తార్, ప్రధాన కార్యదర్శి ఎండీ.హనీఫ్, మహిళా అధ్యక్షురాలు ఈ.పూలమ్మ, కోశాధికారి వెంకటనారాయణ, సహాయ కార్యదర్శి లింగయ్య, ప్రచార కార్యదర్శి వీ.కోటయ్య, కార్యదర్శులు మేడిగ నాగయ్య, ఇస్మాయిల్, స్వామి, దేవి కృష్ణవేణి, చిన్న కృష్ణయ్య సోమలింగమ్మ తదితరులు పాల్గొన్నారు.



రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

నవతెలంగాణ-కేతపల్లి

వరదల్లో చనిపోయిన కుటుంబాలకు 20 లక్షల ఎక్స్ గ్రేషియ ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు డిమాండ్ చేశారు. కేతేపల్లి మండల కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో తుఫాన్ వరద బాధితుల కోసం శుక్రవారం విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా బొజ్జ చిన్న వెంకులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వరదలతో చనిపోయిన వారికి 20 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, ఇల్లు కూలిపోయిన వారికి డబుల్ బెడ్రూం ఇల్లు నిర్మించి ఇవ్వాలని, పాక్షికంగా నష్టపోయిన క్షతగాత్రులైన వారికి 10 లక్షల సాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రజల వద్దకు వెళ్లి విరాళాలు సేకరించారు. విరాళాలు ఇచ్చిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిహెచ్ లూర్దు మారయ్య, రైతు సంఘం నాయకులు కోట లింగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కర్ర బాలయ్య, గోలి ఎల్లయ్య, ఆదిమల్ల నాగయ్య, వీరబోయిన పల్లయ్య, కర్ర సందీప్, చెరుకు రమణ పాల్గొన్నారు.

'ఆర్టీసీ విలీనం ఆస్తుల కోసమే'

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం ఆస్తులు, ఎన్నికల కోసమేనని, 9 ఏండ్లుగా గుర్తురాని ఆర్టీసీ కార్మికులు ఇప్పుడు గుర్తుకొచ్చారా అంటూ బీఎస్పీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మేడి ప్రియదర్శిని విమర్శించారు. శుక్రవారం స్థానికంగా ఆమె విలేకరులతో మాట్లాడారు. ఆర్టీసీ కార్మికులారా కేసీఆర్ ప్రభుత్వంలో విలీనం చెయ్యడం మొదటగా మీ ఘనవిజయం, ఆర్టీసీ సమ్మె సమయంలో ఆత్మహత్య చేసుకున్న కార్మికుల త్యాగల ఫలితం అని పేర్కొన్నారు. ఆర్టీసీ కార్మికులు రేయింబవళ్ళు కష్టపడి సంపాదించిన వేల కోట్ల రూపాయల ఆస్తులను అమ్ముకోవడానికే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తున్నట్లు రాష్ట్ర సర్కారు కొత్త డ్రామాకు తెరతీసిందని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు ,ఆర్టీసీ కార్మికులు తమ ఓటుతో బుద్ధి చెప్పాలని, సామాన్య ప్రజలు కార్మికులు బతుకులు మారాలంటే అది కేవలం బీఎస్పీ పార్టీతోనే సాధ్యమని పిలుపు నిచ్చారు.

రైతుబీమా నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-కేతెపల్లి

నేటితో 2023 సంవత్సవరానికి సంబంధించి రైతుభీమా నమోదుకు గడువు ముగుస్తుంది. కావున18.06.2023 నాటికి కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు వచ్చి, 18 నుంచి 59 సంవత్సరాల మధ్య వయసులో ఉన్న రైతులు ఈనెల 5 వరకు నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి పురుషోత్తం తెలిపారు. శుక్రవారం కేతేపల్లిలో ఆయన రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేతేపల్లి, భీమారం, ఇప్పలగూడెం గ్రామాలలో ఉన్న రైతు వేదికలలో వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి దరఖాస్తులను స్వయంగా పట్టాదారు(రైతు)వచ్చి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రైతుభీమాకు రైతు పట్టాదారు పాస్ పుస్తకం, భీమా చేయించుకొనే రైతు ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డు, భీమా చేయించుకొనే రైతు తప్పనిసరిగా రావాలన్నారు.



అధికారుల సూచన మేరకే పాఠశాల భవనం కూల్చినం

- నరేందర్‌గౌడ్ ఆరోపణలు అబద్ధం
- అభివృద్ధిని చూసి ఓర్వలేకనే మాపై ఆరోపణలు
- ఎవరిపై అక్రమ కేసులను బనాయించలేదు
- విలేకరుల సమావేశంలో తక్కెలపాడు సర్పంచ్ చౌగాని బిక్షం

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మండలం తక్కెళ్ళపాడు గ్రామంలో అధికారులు శిథిలావస్థకు చేరిన పాఠశాల స్థానంలో ఆస్పత్రిని నిర్మించాలని చెప్పడంతో తాము భవన కూల్చివేత పనులను ప్రారంభించామని తక్కలపాడు సర్పంచ్ చౌగాని బిక్షం అన్నారు. శుక్రవారం మిర్యాలగూడలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారుల ఆదేశాల ప్రకారమే గత 40 ఏళ్ల క్రితం నిర్మించిన పాఠశాల భవనను కూల్చి అక్కడ ఆస్పత్రిని నిర్మించడం వల్ల గ్రామం మధ్యలో అన్ని రకాల వసతులు, అందుబాటులో వైద్యం లభిస్తుందనే ఒక మంచి ఉద్దేశంతో తాము నిర్మాణ పనులను చేపట్టాలనుకున్నామన్నారు. ఇందులో ఎలాంటి రాజకీయ దురుద్దేశం లేదని, కేవలం గ్రామ అభివృద్ధిలో భాగంగానే నిర్మాణం తలపెట్టామని తెలిపారు. భవనం కూల్చివేత కంటే ముందు అంగన్‌వాడీ కేంద్రంలో చదువుకుంటున్న విద్యార్థులకు తాత్కాలికమైన వసతిని సైతం చూసామన్నారు. ఈ విషయం తెలియక మాజీ సర్పంచ్ నరేందర్‌గౌడ్, భవన కూల్చివేతను ఆపు చేయడానికి రావడంతో పాటు దాని సమీపంలో ఉన్న తమ ఇంటిపైకి దుర్భాషలాడుతూ తన భార్యను చెప్పరాని మాటలతో అసభ్యంగా మాట్లాడారన్నారని ఆరోపించారు. వెంటనే తమ కుటుంబ సభ్యులు ఫోన్ ద్వారా తనకు సమాచారం అందిస్తే పోలీసుల సహకారాన్ని కోరామన్నారు. అదే సమయంలో నరేందర్ గౌడ్ ఫిర్యాదు చేయడానికి పోలీస్ స్టేషన్‌కు రావడం, అ సమయంలోనే పోలీస్ స్టేషన్లో మేము కూడా ఉండడం చూసి తన బండారం ఎక్కడ బయటపడుతుందో నేమో అని భయపడి పోలీసులకు చిక్కకుండా, కావాలని మమ్మల్ని ఇబ్బందులకు గురి చేసేందుకు డ్రామా ఆడుతున్నాడని తెలిపారు. గతంలో నరేందర్ సర్పంచ్‌గా ఉన్నప్పుడు ఎలాంటి అభివృద్ధి జరగకపోవడంతో భవిష్యత్తులో తన రాజకీయ జీవితం ముగిస్తుందన భావించి ప్రస్తుత సర్పంచ్ కాలంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక మతిభ్రమించి తమపై నిరాధారమైన ఆరోపణలు చేయడం బాధాకరమన్నారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ అమరావతి సైదులు, చౌగాని సతీష్, సీపీఐ(ఎం) నాయకులు సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి తహసీల్దారుగా దేవా సింగ్

నవతెలంగాణ-నాంపల్లి



నాంపల్లి మండలానికి నూతన తహసీల్దార్‌గా గుగులోతు దేవ సింగ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన జనగామ జిల్లా నుండి బదిలీపై నాంపల్లి మండలానికి వచ్చారు. నాంపల్లి మండలంలో ఇప్పటివరకు పనిచేసిన తహసీల్దార్ అంబటి అంజనేయులు, జనగామ జిల్లాకు బదిలీపై వెళ్లారు.

తహసీల్దార్‌కు సన్మానం



నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి మండలానికి నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన యాదగిరిరెడ్డిని శుక్రవారం వెంపటి,సూర్యతండా గ్రామాల సర్పంచులు అబ్బగాని పద్మ సత్యనారాయణగౌడ్, లకావత్ యాకునాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రచ్చ నవీన్ మర్యాద పూర్వకంగా కలిశారు.శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇరుగు మురళి, అంబేద్కర్, దినేష్,అశోక్, తదితరులు పాల్గొన్నారు.

కళాకారుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత



నవతెలంగాణ-అర్వపల్లి

ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందిన సీనియర్ ప్రజానాట్యమండలి కళాకారుడు పగిడిమర్రి రాజులి కుటుంబాన్ని శుక్రవారం ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీనర్సయ్య యాదవ్ పరామర్శించి వారి కుటుంబానికి రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పొన్న హరిప్రసాద్,పెద్దిశ్రీనివాస్, కుంభం నాగరాజు, యోగానందం, తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా అధ్యక్షుడు మేడిపల్లి వేణు,చింతలసురేష్, బొబ్బిలిలింగమల్లు, చింతల సైదులు, పగిడిమర్రి సాయిలు, ఎల్లేష్ పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో బీజేపీ ఓటమే సీపీఐ(ఎం) లక్ష్యం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి

నవతెలంగాణ-తిరుమలగిరి

మణిపూర్ రాష్ట్రంలో 100 రోజులుగా మారణ హోమం జరుగుతున్నా, ప్రతిపక్షాలు పార్లమెంట్ సాక్షిగా ఆందోళన చేస్తున్నా ప్రధానమంత్రి మోడీ నోరు మెదపకపోవడం దురదృష్టకరమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు.శుక్రవారం మండలపరిధిలోని తొండ గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాటయోధులు, తిరుమలగిరి తొలి ఎంపీపీ పోరండ్లదాసు స్మారక స్థూప నిర్మాణపనులను ఆయన పరిశీలించి మాట్లాడారు.మణిపూర్ రాష్ట్రంలో వందలకొద్దీ హత్యలు, మహిళలపై లైంగికదాడులు జరుగుతున్నందున ఇంటర్నెట్ సేవలు నిలిపివేయాల్సి వచ్చిందని స్వయాన ఆ రాష్ట్ర సీఎం వ్యాఖ్యానించడం ఆ రాష్ట్రంలో బీజేపీ పాలనావైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు.ఆ రాష్ట్రంలో వందల కొద్ది ఘటనలు జరిగాయని, ఆ ఘటనల్లో అనేకమంది అత్యాచారాలకు గురయ్యారని అక్కడి సీఎం ప్రకటించడం సిగ్గుచేటన్నారు.ఆదివాసీ మహిళ అయిన రాష్ట్రపతి, దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు తక్షణం జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు.గత మూడు నెలల నుండి మణిపూర్ లో మారణ హోమం జరుగుతుంటే దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఎన్నికల ప్రచారం, విదేశాలు తిరగడం చేశారే తప్ప ఆ రాష్ట్రంలో పర్యటించి శాంతిని నెలకొల్పలేక పోయారని విమర్శించారు. ప్రధాని ప్రారంభంలోనే స్పందించి ఉంటే ఇంతటి దారుణాలు



వందల కొద్ది మరణాలు, మహిళలపై సామూహిక హత్యాచారాలు జరిగేవి కావన్నారు.పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు నెత్తి నోరు మొత్తుకున్నా ప్రధాని స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు.కుకీ గిరిజన తెగకు సంబంధించిన ఒకర్ని తల నరికి తడకకు వేలాడదీశారంటే ఆ రాష్ట్రంలో ఎంతటి భయాందోళన వాతావరణం ఉందో అర్థమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.శతాబ్దాలుగా గిరిజన తెగలు, ఇతర ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్న మణిపూర్ రాష్ట్రంలో మారణహోమం జరగడానికి బీజేపీ అనుసరించిన మతోన్మాద రాజకీయాలే కారణమని ఆగ్రహం వ్యక్తం చేశారు.దేశ రక్షణ కోసం పని చేసిన ఒక సైనికుడి భార్యని తన కళ్ళముందే బట్టలూడదీసి నగ్నంగా ఊరేగించి సామూహిక లైంగికదాడికి పాల్పడడమంటే భారతమాత సిగ్గుతో తలదించుకునే విధంగా ఉన్నదన్నారు.దేశంలో బీజేపీ అవలంబిస్తున్న విద్వేష, మతోన్మాద విధ్వంసకర విధానాలకు మణిపూర్ మారణహోమం ఒక ఉదాహరణ మాత్రమేనని అన్నారు.సైన్యం, పోలీసుల కళ్ళెదుటే ఇంతటి దారుణాలు జరుగుతుంటే అరికట్టలేని ఆ రాష్ట్ర బీజేపీ ప్రభుత్వం ఒక్క క్షణం కూడా అధికారంలో ఉండడానికి అర్హత లేదన్నారు.వెంటనే బర్తరఫ్ చేసి శాంతిని నెలకొల్పేందుకు సుప్రీంకోర్టు ఆధ్వర్యంలో ఒక కమిటీని వేసి విచారణ జరపాలని డిమాండ్ చేశారు.మహిళలను నగ్నంగా ఊరేగించి సామూహిక లైంగికదాడులకు పాల్పడిన బీజేపీ గూండాలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.మతోన్మాద విధానాలను అనుసరిస్తున్న బీజేపీని ఓడించడమే సీపీఐ(ఎం) లక్ష్యం అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఆ పార్టీకి వ్యతిరేకంగా బీఆర్ఎస్ నిలబడిందని, అందుకే వామపక్షాలు మద్దతిస్తున్నాయన్నారు.రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీతో కలిసి పని చేస్తామన్నారు.ఆ పార్టీ ఒంటరిగా వెళితే ఓటమి తప్పదని వామపక్షాలను కలుపుకొని వెళితే ఆ పార్టీకి లాభం జరుగుతుందన్నారు.బీఆర్ఎస్‌తో పొత్తు ఉన్నా, లేకున్నా ఈ రాష్ట్రంలో సీపీఐ,సీపీఐ(ఎం) కలిసి తమకు బలమున్న స్థానాల్లో పోటీ చేస్తామన్నారు.ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లిసైదులు, కోటగోపి, మండల కార్యదర్శి జి. ఉప్పలయ్య, మండలకమిటీ సభ్యులు కడారి లింగయ్య, వనం సోమయ్య, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సర్కారు బడికి ప్రభుత్వ ఉద్యోగి కొడుకు



- ఆదర్శవంతంగా నిలుస్తున్న ఆర్డీఓ

నవతెలంగాణ-కోదాడరూరల్

సర్కారు బడికి విద్యార్థులను పంపించాలంటే ఎవరు ఏమంటారోనని ఆలోచించే ఈ రోజుల్లో పట్టణంలో నూతనంగా వచ్చిన ఆర్డీఓ సూర్య నారాయణ తన కుమారులను సర్కారీ కళాశాల పాఠశాలలో చేర్పించి అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.శుక్రవారం పట్టణానికి నూతనంగా వచ్చిన ఆర్డీవో సూర్యనారాయణ తన పిల్లలను ప్రభుత్వ కళాశాలలో చేర్పించారు. ఆర్డీఓ చిన్న కుమారుడు యోషిత్‌నాయుడును బాలుర ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో తెలుగు మీడియంలో చేర్పించగా, పెద్ద కుమారుడు షణ్ముఖనాయుడిని కేఆర్ఆర్ పభుత్వ కళాశాలలో ఇంటర్ ఫస్టియర్‌లో చేర్పించారు.చిన్నప్పటి నుండి ఇద్దరి కుమారులను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పిస్తూ...తాను పాటిస్తూ పదిమందికి ఆదర్శంగా నిలుస్తున్న ఆర్డీవోను మిగతా ఉద్యోగుల సైతం ఆదర్శంగా తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



ఆన్‌లైన్ లోదరఖాస్తులకు అవకాశం కల్పించాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పేద ముస్లింలకు ప్రభుత్వం ప్రకటించిన లక్ష రూపాయల ఆర్థికసహాయం పొందడానికి ప్రభుత్వం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకునే అవకాశం కల్పించాలని బీఆర్ఎస్ జిల్లా మైనారిటీ నాయకులు ఎస్కె మన్సూర్‌అలీ అన్నారు.శుక్రవారం మైనార్టీ పెద్దలసమక్షంలో ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా బ్యాంకులకు సంబంధం లేకుండా నిరుద్యోగ ముస్లిములకు ఆర్థికసాయం చేయడం కోసం 250 కోట్ల రూపాయల నిధులు విడుదల చేసిందన్నారు. అయితే గతంలో వివిధ వృత్తులకు సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకున్న వారికి మాత్రమే ప్రస్తుతం ఈ పథకం వర్తింపజేస్తు న్నారన్నారు. అర్హులైన మహిళలందరికీ కుట్టు మిషన్లను అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మతపెద్దలు ఎస్‌కే.ఖాశీంసాహెబ్, ఎస్‌కె.అబ్దుల్లా, ఎండి శంషుద్దీన్,ఖాదర్‌బాషా, సుభాని, ఎస్‌కె.ఇమామ్, ఎండి జలీల్ పాల్గొన్నారు.

దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్టు న్యాక్ ట్రెయినర్ తాటికొండ కృష్ణవేణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.నేషనల్ కన్‌స్ట్రక్షన్ తెలంగాణ ప్రభుత్వ కార్మిక శాఖ వారి సహకారంతో ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు.భవన నిర్మాణ రంగ కార్మికులకు ఇతర నిర్మాణ రంగంలో కార్మికులకు కార్మిక సంక్షేమ మండలి లేబర్ కార్డు ఉన్న మహిళలకు మూడు నెలల ఉచిత శిక్షణ ఇచ్చి ఉచితంగా కుట్టు మిషన్ ను న్యాక్ సర్టిఫికెట్‌ను అందజేస్తామన్నారు.35 లోపు మహిళలు అర్హులన్నారు.పూర్తి వివరాలకు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో న్యాక్ కేంద్రంలో గాని లేదా 99 084 09884ను సంప్రదించాలని తెలిపారు.



ధరావత్ స్వాతి ఇకలేరు

నవతెలంగాణ-చివ్వెంల

మండలపరిధిలోని జగనతండాకు చెందిన ధరావత్ చాంప్లా-భూభా దంపతుల కుమార్తె స్వాతి (23)ప్రాంక్రియాటిస్ కేన్సర్‌తో మృతి చెందింది.శుక్రవారం పలువురు ఆమె పార్థివదేహానికి పూలమాలలేసి కుటుంబసభ్యులకు ప్రగాఢసానుభూతి తెలిపారు. బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ కొద్దిరోజుల కింద రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డికి తనకు పోలీస్‌కావాలనే కోరిక ఉందని విన్నవించుకోగా ఆయన పెద్దమనస్సుతో వెంటనే సూర్యాపేట ఎస్పీరాజేంద్రప్రసాద్‌కు ఫోన్‌లో విషయాన్ని వివరించడంతో ఆమె మనస్సులోని మాటను తీర్చాలంటూ ఆదేశించారు.'మేక్ ఏ విష్'లో భాగంగా ఒక్కరోజు చివ్వెంలఎస్సైగా విధులు నిర్వర్తించినవిషయం తెలిసిందే.ఈ కార్యక్రమంలో గుగులోత్ బాలాజీనాయక్, జాటోత్ డేవిడ్‌రాజు, మోజెస్, ధరావత్ శ్యాంసన్, ధరావత్‌రాములు,ధరావత్ లాకు నాయక్, జలగం జేమ్స్, పందిమార్క్, వరికుప్పల మత్తయి, రవీందర్, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.



పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ

నవతెలంగాణ-నేరేడుచర్ల

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దిర్శించర్లలో విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా సరఫరా చేయబడిన ఏకరూప దుస్తులు రెండవ జతను నేడు ప్రధానోపాధ్యాయులు బట్టు మధు పంపిణీ చేశారు.తదంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు తారతమ్య భేదాలకు లోనవ్వకుండా ఐక్యతను క్రమశిక్షణను అలవర్చే ందుకు ఏకరూప దస్తులు దోహద పడతాయన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి.శ్రీదేవి, వి.శ్రీని వాసరావు, అశోక్ కుమార్, విజయ్ కుమార్, యాదగిరి, ఎస్.కోటిరెడ్డి, బి.శంకర్, బి.వెంకట కృష్ణ, ఎండి షబీనాభేగం పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే సైదిరెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని యాతవాకిళ్లలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పుట్టినరోజు వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా శ్రీబసవలింగేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కోలహాలం లక్ష్మీనర్సింహారాజు, మాజీ సర్పంచ్ కోలహాలం కృష్ణంరాజు,నాయకులు మచ్చ వెంకటేశ్వర్లు,యల్లవుల నాగయ్యయాదవ్, గొట్టం ప్రకాష్, కాటాల లింగరాజు, కుర్రి కాశయ్య, జవాజి సైదులు, బొమ్మకంటి బాలనాగయ్య, సురోజ్,నాగాచారి, కుక్కల సైదులు, బైరి శ్రీను, బైరినరేష్ తదితరులు పాల్గొన్నారు.

పాలకవీడు: మండలంలోని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.పవిత్ర జాన్‌పహాడ్ దర్గాలో మండ లాధ్యక్షుడు క్రిష్టిపాటి అంజిరెడ్డి ఆధ్వర్యంలో, ప్రత్యేక పూజలు నిర్వహించారు.రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం,



పాలకవీడులో...

నియోజకవర్గంలో తమ నాయకుడు సైదిరెడ్డి తిరిగి భారీ



నేరేడుచర్లలో...

మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలవాలని ఆకాంక్షించారు. కేకు కట్ చేసి కార్యకర్తలకు మిఠాయిలు పంచారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ సత్యనారాయణరెడ్డి, తాటికొండ వెంకటిరెడ్డి, పసుపులేటి సైదులు, ఎంపీటీసీ విజయ వెంకట్, కోటిరెడ్డి, మునగాల సైదిరెడ్డి, రామారావు నాయక్, రాజశేఖర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా బీఆర్ఎస్ మండలయువజన విభాగం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు నిర్వహించారు. యువజన నాయకుడు పెరుమాళ్ల సతీష్ 200లకు పైగా ఎమ్మెల్యే ఫేస్‌మాస్కులను అభిమానులకు అందజేశారు. తమ అభిమాన నాయకుడు ఇలాంటి పుట్టినరోజులు మరిన్ని జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల యువజన నాయకులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు.పట్టణపరిధిలోనే కాకుండా మండలంలోని పలు గ్రామాల్లోనూ నియోజకవర్గవ్యాప్తంగా ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు.శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ కడియంవెంకటిరెడ్డి,జెడ్పీటీసీ కొప్పులసైదిరెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మెన్ జక్కుల నాగేశ్వర్‌రావు, కౌన్సిలర్ మంగమ్మ, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు చిట్యాల అమంనాథ్‌రెడ్డి, బెల్లంకొండ అమర్, జెఎస్‌డీ సైదులు ,డాక్టర్ శివప్రసాద్, వేముల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల: బీఆర్ఎస్ నేరేడుచర్ల పట్టణ,మండల ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే జన్మదినవేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి కట్ చేశారు.పలువురు నాయకులు ఎమ్మెల్యేకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. మిఠాయిలు పంచుకున్నారు. నేరేడుచర్ల మున్సిపాలిటీ గౌడ సంఘం నాయకుల



హుజూర్‌నగర్‌లో..

ఆధ్వర్యంలోఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ గజమాలతో ఘనంగా సన్మానించారు.అనంతరం శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరుతూ నేరేడుచర్ల మున్సిపాలిటీ గౌడ సంఘం నాయకులు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ చందమళ్ళ జయబాబు,ఎంపీపీ లకుమళ్ళ జ్యోతి,జెడ్పీటీసీ రాపోలునర్సయ్య, మార్కెట్ కమిటీ చైర్మెన్ నాదెండ్ల.శ్రీధర్‌బాబు,డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్ బాబు, పాలకవీడు మండల అధ్యక్షులు క్రిష్టిపాటి అంజిరెడ్డి, నేరేడుచర్ల వైస్‌ఎంపీపీ తాళ్లూరి లక్ష్మీనారాయణ, మాజీ మండల అధ్యక్షుడు చింతకుంట్ల.సోమిరెడ్డి, గ్రంథాలయం చైర్మెన్ గుర్రం మార్కండేయ,బీఆర్ఎస్ నాయకులు కొణతం సత్యనారాయణరెడ్డి,వల్లంసెట్ల రమేష్ బాబు,ఆకారపు వెంకటేశ్వర్లు,పీఏసీఎస్ చైర్మెన్ అనంత్ శ్రీనివాస్‌గౌడ్, శాఖమూరి శ్రీకాంత్, పట్టణ ప్రధానకార్యదర్శి చిత్తలూరి సైదులు,ఎంపీటీసీలు లింగయ్యయాదవ్ పాల్గొన్నారు.



చింతలపాలెంలో...

చింతలపాలెం: మండలకేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ మండల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శ్రీ శానంపూడి సైదిరెడ్డి జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మండలఅధ్యక్షులు సత్యనారాయణరెడ్డి, ఎంపీపీ కొత్తమద్ది వెంకటిరెడ్డి, జెడ్పీటీసీ చింతరెడ్డి చంద్రకళ సైదిరెడ్డి, వైస్‌ఎంపీపీ పోలనేడి శ్రీనివాస్, సొసైటీ చైర్మెన్ వేములూరు రంగాచారి, మండలయూత్ అధ్యక్షులు నర్సింహారెడ్డి, ప్రధానకార్యదర్శి వెంకటేశ్వర్లు, మండల నాయకులు శ్రీనివాసరావు, షేక్ మైబెల్లి, కట్టమూరు ఉదయ్‌కుమార్, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

కేంద్రప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట

స్వదేశీ నినాదంతో అధికారంలోకొచ్చిన బీజేపీ ప్రభుత్వం 9 ఏండ్ల కాలంలో ప్రభుత్వ రంగ సంస్థలను,విదేశీ, స్వదేశీ కార్పొరేట్ సంస్థలకు కారు చౌకగా అమ్మివేస్తున్న కాషాయి ప్రభుత్వాన్ని క్విట్‌ఇండియా స్ఫూర్తితో బీజేపీ ప్రభుత్వాన్ని వదిలించుకోవడానికి కార్మికులు, కర్షకులు ఐక్యంగా ఉద్యమించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.కేంద్ర కార్మిక సంఘాలు కలెక్టర్ కార్యాలయం ముందు ఆగస్టు 9,10వ తేదీల్లో చేపట్టిన మహాపడావో కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో జరిగిన జిల్లా ఐక్య కార్మిక సంఘాల నియోజకవర్గ స్థాయి సదస్సులో ఆయన మాట్లాడారు.ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, విదేశాలలో ఉన్న నల్లడబ్బును ముక్కుపిండి తెచ్చి పేదల ఖాతాలో రూ.15 లక్షలు వేస్తానని చెప్పి, భేటి పడావో, భేటి బచ్చావో, మేకిన్ ఇండియా వంటి ఆకర్షణీయమైన వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం నిత్యం విదేశీ జపం చేస్తూ, కార్పొరేట్ అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటూ ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు అమ్మి వేస్తున్నారని విమర్శించారు.పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను ఒకే ఒక కలం పోటుతో రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చి కార్మికహక్కులను నేలరాశారని వాపోయారు.మహాపడావో కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 9న సూర్యాపేట కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వర్తించే మహా పడావోలో అధిక సంఖ్యలో కార్మికులు పెద్దఎత్తున పాల్గొనాలని



పిలుపునిచ్చారు.రాంబాబు(సీఐటీయూ) కునుకుంట్ల సైదులు(ఐఎఫ్‌టీయూ) ప్రభాకర్(ఏఐటీయూసీ),చొక్కయ్యగౌడ్ (ఐఎన్‌టీయూసీ)అధ్యక్షతన జరిగిన సదస్సులో ఇఫ్టూ జిల్లా కార్యదర్శి గంటనాగన్నసీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం.రాంబాబు, ఏఐటీయూసీ ప్రాంతీయ కార్యదర్శి ప్రభాకర్,శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ చెరుకు యాక లక్ష్మీ ప్రభుత్వ వైద్యశాల తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు శ్రీను, దుర్గ, ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు వేణు,ఆల్ షాప్ రిక్షా కార్మిక సంఘం నాయకులతో పాటు దుర్గ, సంధ్య, సుభాని, తదితరులు పాల్గొన్నారు.



లైఫ్ ఇన్సూరెన్స్ చేసుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

ప్రతి మనిషి తప్పనిసరిగా లైఫ్ ఇన్సూరెన్స్ చేసుకోవాలని ఏపీజీవీబీ బ్యాంకు ఆర్ఎం పెండ్యాల శ్రీనివాసులు అన్నారు.శుక్రవారం మండలపరిధిలోని ఏండ్లపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు మరణించిన భూక్యా సైదా భార్య నాగమణికి ఏపీజీవీబీ బ్యాంకు ద్వారా లైఫ్ ఇన్సూరెన్స్ రూ.20 లక్షల చెక్కును అందజేసి మాట్లాడారు.నేటి సమాజంలో ఎటునుంచి ప్రమాదం వస్తుందో తెలియదన్నారు.ఏపీజీవీబీలో అకౌంట్ ఉన్న ప్రతిఒక్కరూ లైఫ్ఇన్సూరెన్స్ చేసుకోవాలన్నారు.లైఫ్ ఇన్సూరెన్స్‌తో కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దండి సుగుణమ్మ, బ్యాంకు అధికారులు రాజేష్, రాజేశేఖర్‌రెడ్డి, జగదీశ్, జ్ఞానసుమ, భరణి, కిరణ్, ఏపీఎం వెంకన్న, గ్రామస్తులు కుంట్ల వెంకటనాగిరెడ్డి, కుంట్ల సుదర్శన్‌రెడ్డి, ధరావత్ శంకర్, జోతులు లింగయ్య,భీష్మారెడ్డి, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులను ఆదుకోవాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

వరద బాధితులకు ఆర్థికసాయం చేసి ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు.రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం తిరుమలగిరి మండల కేంద్రంలో విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదల ప్రభావాల వల్ల ఎంతోమంది ప్రజలు ఇండ్లు సామాగ్రి కోల్పోయి అనాథులుగా మిగిలారన్నారు. వారిని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని, అదేవిధంగా ఆపదలో ఉన్న పేదవాళ్ళను ఆదుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల



కన్వీనర్ గుమ్మడవెల్లి ఉప్పలయ్య, రాయల రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మోతె తహసీల్దార్‌గా ప్రకాశ్‌రావు

నవతెలంగాణ-మోతె

మోతె మండల తహసీల్దార్‌గా ఎస్‌టీ.ప్రకాశ్‌రావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.ఈయన హుజూర్‌నగర్ ఆర్డీఓ కార్యాలయం నుండి ఇక్కడికి బదిలీపై వచ్చారు.ఇక్కడ పని చేస్తున్న యాదగిరి నల్లగొండ జిల్లా తిరుమలగిరిసాగర్‌మండలానికి బదిలీపై వెళ్లారు.

తడి, పొడి సాగు విధానంతో అధికదిగుబడులు



నవతెలంగాణ-అర్వపల్లి

వరిలో అధిక దిగుబడులు తడి,పొడి సాగు విధానంతోనే సాధ్యమని సీసీఎక్స్ అసోసియేటెడ్ వైస్‌ప్రెసిడెంట్ ఎస్.నర్సింహారెడ్డి, స్వామి వివేకానంద గ్రామీణ అభివృద్ధి సంస్థ డైరెక్టర్ గౌస్మియ అన్నారు.శుక్రవారం మండలపరిధిలోని అడివెంలలో రైతులకు తడి, పొడి విధానంలో వరి సాగుపై కోర్ కార్బన్ ఎక్స్‌ల్యూషన్ ప్రయివేట్ లిమిటెడ్ వారి నేతృత్వంలో స్వామి వివేకానంద గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుతున్న వాతావరణ పరిస్థితుల వలన భూగర్భ జలాలపై ఒత్తిడి పెరగడం వల్ల వ్యవసాయంలో నీటి సమర్థ యాజమాన్య పరిస్థితులను పాటించడం ఎంతో అవసరమన్నారు.వరి పొలంలో అతి ప్రమాదకర వాతావరణ కాలుష్యానికి కారణమైన మీథేన్ విషవాయువును విడుదల కాకుండా నివారించవచ్చని సూచించారు.తడి, పొడిపద్ధతిలో వరి సాగు చేయడం వలన వరి పంట వేరు వ్యవస్థ బలంగా అభివృద్ధి చెంది బలమైన గాలులకు కింద పడిపోకుండా ఉంటుందన్నారు.దిగుబడి కూడా అధికంగా వస్తుందని, నీటి వినియోగ శాతం 17 నుండి 30 వరకు తగ్గుతుందన్నారు.రైతులు కోఆర్డినేటర్లకు సహకరించి సాగు విధానాన్ని పాటించాలని కోరారు ఈకార్యక్రమంలో స్వామి వివేకానంద గ్రామీణాభివృద్ధి సంస్థ జిల్లా మేనేజర్ జీషాన్‌అలీ, సీసీఎక్స్ కన్సల్టెంట్స్ పాండు, వివేకానంద గ్రామీణాభివృద్ధి సంస్థ సూపర్వైజర్ బానోత్ యాకుబ్ నాయక్, మత్స్యశాఖ చైర్మెన్ పిట్టల జానయ్య వివిధ మండలాల కోఆర్డినేటర్స్, రైతులు పాల్గొన్నారు.

ఏఎన్‌ఎంల ముందస్తు అరెస్టు

నవతెలంగాణ-తిరుమలగిరి

చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం తిరుమలగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పనిచేస్తున్న రెండవ ఏఎన్‌ఎంలను హైదరాబాద్‌కు తరలివెళ్లకుండా తిరుమలగిరి పోలీసులు ముందస్తు చర్యగా అరెస్ట్ చేశారు.అరెస్టయిన వారిలో ఏఎన్‌ఎంలు సుచరిత, నర్సమ్మ, అనంతుల లలిత, భానుమతి, పద్మ తదితరులు ఉన్నారు.అనంతరం వ్యక్తిగత జామీను పై విడుదల చేశారు.

రైతు బీమా దరఖాస్తుకు నేడు చివరి తేదీ

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ఆలేరు పరిధిలోని రైతు బీమాకు దరఖాస్తు చేసుకోని రైతులు ఆన్లైన్లో దరఖాస్తుకు ఈనెల 5 శనివారం చివరి తేదని, ఆలేరు మండల వ్యవసాయ అధికారిని పద్మజ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.18 నుంచి 59 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి, 2018 వరకు పట్టా పాస్ పుస్తకాలు వచ్చిన రైతులు,ఇప్పటి వరకు రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోకుండా ఉన్నట్లయితే అట్టి రైతులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పట్టా పాసు పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, నామిని ఆధార్ కార్డు జిరాక్స్రైతు బీమా దరఖాస్తు ఫారం జతపరచాలని కోరారు.

బస్‌పాస్ కౌంటర్ ఏర్పాటు చేయాలని వినతి

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఆలేరు బస్టాండ్‌లో బస్ పాస్ కౌంటర్ ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలో బస్టాండ్ కంట్రోలర్ సుదర్శన్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ బస్ పాస్ కౌంటర్ లేకపోవడం వల్ల విద్యార్థులు బస్‌పాస్ కోసం భువనగిరి లేదా జనగాం లాంటి ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడాల్సి వస్తోందని తెలిపారు. వెంటనే బస్‌పాస్ కౌంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హరితహారం లక్ష్యాన్ని సమన్వయంతో పూర్తి చేయాలి

- కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి

నవతెలంగాణ- భువనగిరి రూరల్



తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో జిల్లాలో వివిధ శాఖలకు కేటాయించిన లక్ష్యాన్ని జిల్లా అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని కలెక్టర్ వినయ కృష్ణారెడ్డి ఆదేశించారు. శుక్రవారం కాన్ఫరెన్స్ హాల్‌లో ఆయన జిల్లాలో జరుగుతున్న హరితహారంపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో హరితహారం ద్వారా 21 లక్షలా 88 వేల మొక్కలు నాటే లక్ష్యాన్ని ఇచ్చామన్నారు. ఇందులో 8 లక్షలా 75 వేల మొక్కలు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా, 2 లక్షల మొక్కలు జిల్లా అటవీ శాఖ ద్వారా, 3 లక్షల మొక్కలు 6 మున్సిపాలిటీల ద్వారా, మిగిలినవి వివిధ శాఖల ద్వారా నిర్దేశించించినట్టు తెలిపారు. ఇప్పటి వరకు 15 లక్షలా 4 వేల మొక్కలు నాటినట్టు తెలిపారు. మిగతా లక్ష్యాన్ని వేగంగా సాధించాలని, గుంతలు తీసే పని పూర్తి చేసి త్వరగా ప్లాంటేషన్ పూర్తి చేయాలని, ఈజీఎస్, నాన్ ఈజీఎస్ పనుల క్రింద కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి మండలానికీ 5 చొప్పున కేటాయించిన బృహత్ పల్లె ప్రకృతి వనాలకు సంబంధించి 85 బృహత్ పల్లెప్రకృతి వనాలకు గాను 51 వనాలు పూర్తి అయ్యాయని, మిగతా వాటిని త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అర్బన్ పట్టణ ప్రకృతి వనాలకు సంబంధించి భువనగిరి, చౌటుప్పల్ మున్సిపాలిటీలలో పూర్తి అయ్యాయని, మిగతా మున్సిపాలిటీలలో కూడా వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. 421 గ్రామ పంచాయితీలు, 229 హ్యాబిటేషన్లలో ఏర్పాటు చేసిన 650 పల్లెప్రకృతి వనాలలో మొక్కల సంరక్షణను పరిశీలిస్తుండాలని సూచించారు. రోడ్లు భవనాల శాఖ, పంచాయితీరాజ్ శాఖల ఆధ్వర్యంలో రోడ్లకిరువైపులా అవెన్యూ ప్లాంటేషన్ పనులను వేగంగా చేపట్టాలని ఆదేశించారు. పండ్ల తోటల పెంపకానికి సంబంధించి 2023-24 సంవత్సరానికి జిల్లాలో 1410 ఎకరాల లక్ష్యానికి గాను ఇప్పటి వరకు 831 ఎకరాలు గుర్తించినట్టు తెలిపారు. మిగతా లక్ష్యాన్ని కూడా గుర్తించి రిజిస్ట్రేషన్స్ పూర్తి చేయాలని, ఫీల్డ్ సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి వీరారెడ్డి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సి హెచ్ కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టరు నాగిరెడ్డి, జిల్లా అటవీ అధికారి పద్మజారాణి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి భూక్యా మాన్యా, జిల్లా ఎక్సైజ్ అధికారి నవీన్ కుమార్, జిల్లా పంచాయితీ అధికారి సునంద, జిల్లా వెనుకబడిన తరుగతుల సంక్షేమ అధికారి యాదయ్య, జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారి జయపాల్ రెడ్డి, ఎస్సి కార్పోరేషన్ ఇది శ్యాంసుందర్, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీలక్ష్మి, జిల్లా గ్రౌండ్ వాటర్ డిడి జ్యోతికుమార్, జిల్లా నీటిపారుదల శాఖ అధికారి నర్సింహ, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, జిల్లా ఉద్యానవన అధికారి అన్నపూర్ణ, జిల్లా వ్యవసాయ అధికారి అనూరాధ, రోడ్లు భవనాల శాఖ ఎస్ఇ శంకరయ్య, పంచాయితీ రాజ్ శాఖ ఈఈ వెంకటేశ్వర్లు, సివిల్ సప్లయ్ డీఎం గోపీకృష్ణ, జిల్లా మార్కెటింగ్ అధికారి సబిత, జిల్లా ఉపాధి కల్పన అధికారి సాహితి, మున్సిపల్ కమిషనర్లు, అధికారులు పాల్గొన్నారు.



మణిపూర్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలి

- ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ

నవతెలంగాణ - భువనగిరి

మణిపూర్ రాష్ట్రంలో మహిళల మీద దాడిని చూస్తుంటే దేశంలో మహిళలకు రక్షణ లేదని, మణిపూర్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ,ప్రగతి శిలా మహిళా సంఘం జిల్లా కార్యదర్శి రాచకొండ సీత డిమాండ్ చేశారు. మణిపూర్ అల్లర్లపై శుక్రవారం జిల్లా కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి మానవహారంతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సభ్య సమాజం తలదించుకునేలా మణిపూర్ రాష్ట్రంలో మహిళలపై జరిగినటువంటి సంఘటన దేశంలో ఉన్న మహిళా సమాజం మొత్తం కించపరచబడిందన్నారు. అక్కడ అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కనీసం స్పందన లేకుండా దేశ ప్రధాని మణిపూర్‌లో జరిగిన సంఘటన పై మాట్లాడకుండా మౌనంగా ఉండడం దేనికి సంకేతం అని వారు ప్రశ్నించారు. సభ్య సమాజం తలదించుకునే చర్య మణిపూర్‌లో జరిగిందని దీనికి మేధావులు ప్రజాతంత్ర వాదులు ఎదిరించాలని పిలుపునిచ్చారు. ఈ మానవహారంలో పలు ప్రజా సంఘాలు వివిధ పార్టీల నాయకులు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అసందర్భంగా సోషల్ జస్టిస్ రాష్ట్ర నాయకులు ఇష్రత్ ,మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సోమన సబిత, డీఎస్పీ జిల్లా మహిళా కన్వీనర్ ప్రసన్న సంతోషి, బీఎస్పీ రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య . డీటీఎఫ్ రాష్ట్ర నాయకులు బాల నర్సయ్య, సీపీఐ జిల్లా సమితి కార్యవర్గ నాయకులు ఏషాల అశోక్ , ప్రముఖ జర్నలిస్టు సామ మల్లారెడ్డి , వైఎస్సార్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎండీ. అతర్ ,బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఉప్పల జహంగీర్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు,బర్రె జహంగీర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల ప్రజాసంఘాల నాయకులు ఎండీ మేజర్ రఫీగౌరి,స్టాన్లీ సరోజ,కల్లూరి నాగమణి,నర్సమ్మ లలిత, బీ లావణ్య,జ్యోతి,శ్రీనివాస చరీ , కోడారి వెంకటేష్ పురుషోత్తం రెడ్డి అరే పుష్ప ,భాగ్య ,విజయ రుక్మని ,పద్మ,రాకేష్,అసద్,వసిం,అమీర్,బాబులు, గడ్డం వెంకటేష్, కల్లూరి మల్లేష్, దాసరి పాండు, బొడ భాగ్య, దయ్యాల నరసింహ,ముత్యాలు పాల్గొన్నారు.



కల్వర్టును నిర్మించాలి

నవతెలంగాణ -వలిగొండరూరల్

వలిగొండ నుండి కంచనపల్లి, రెడ్లరేపాక వెళ్లే మార్గంలో దాసిరెడ్డిగూడెం వద్ద ఉన్న పాత కల్వర్టు స్థానంలో నూతన కల్వర్టు నిర్మించాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ నూతన కల్వర్టు నిర్మాణం వెంటనే చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోఆ మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, సిపిఎం శాఖ కార్యదర్శి కొమ్ము స్వామి, నాయకులు పాలోజూ శంకరాచారి, కందుల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు జులూరు పిఏసీఎస్ ఎదుట ధర్నా

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

మండల పరిధిలోని జూలూరు గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ముందు ఈ నెల5 జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి కోరారు. గురువారం స్థానికంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రైతాంగానికి అన్ని విధాలా ప్రభుత్వం నుండి సహకారం అందించడానికి తగిన సూచనలు సలహాలు చైతన్యం కల్పించడానికి నూతన వ్యవసాయ విధానాన్ని తెలియజేయడానికి ఏర్పాటుచేసిన ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం నేడు అవినీతికి మారిందన్నారు . పీఏసీఎస్‌లో జరిగినఅవినీతి 44 లక్షల రూపాయలను వెంటనే రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాకు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు కొండమడుగు నరసింహ, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి హాజరుకానున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి , మంచాల మధు , దాసరి రాజు బుగ్గ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

రజకుల అభివృద్ధికి నిధులు కేటాయించాలి

నవతెలంగాణ -బొమ్మలరామారం



గ్రామీణ ప్రాంతాల కులవృత్తికి నమ్ముకుని జీవనం సాగిస్తున్న రజక కుటుంబాలు అధ్వాన స్థితిలో ఉన్నాయని రజక కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వం వెంటనే రజక సంఘాలకు నిధులు కేటాయించాలని రజక సంఘం నాయకులు జూపల్లి పాండు కోరారు.మండల కేంద్రంలోని శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..ఆర్థికంగా రాజకీయంగా రజకులు వెనుకబడి ఉన్నారని. రజక సంఘాల నిధులు అందజేయాలని సబ్సిడీపై రుణాలు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జూపల్లి భారత్, తుంకుంట గణేశ్ వడ్లకొండ రమేష్,అనిల్, భాస్కర్, నాగులు, కేశనాగులు, వినోద్, మురళి, శేకర్, సంజ్, ఈశ్వర్, వినయ్, ఉపేందర్, మహేష్, శ్రీకాంత్, నాగులు, రజక సంఘ నాయకులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌ను సన్మానించిన ఎంపీపీ

నవతెలంగాణ-తుర్కపల్లి



నూతన తహసీల్దార్ గుగులోతు దేశ్యానాయక్‌ను శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో ఎంపీపీ భూక్యాసుశీల రవీందర్ నాయక్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, ఏఎంసీ డైరెక్టర్ గుగులోతు మోతి రామ్ నాయక్, డైరెక్టర్లు భూక్య నర్సింహులు నాయక్ , జెల్ల వెంకటేష్ గౌడ్, ఆలేరు సోషల్ మీడియా కన్వీనర్ నల్ల శ్రీకాంత్, నాయకులు పూలపల్లి వెంకటేష్ యాదవ్ ,మేకల బాలకృష్ణ యాదవ్, రాకల రమేష్ గౌడ్ ,అల్లం దుర్గ కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

చిన్నేరు వాగు పై బ్రిడ్జి నిర్మించాలి

నవతెలంగాణ -బీబీనగర్

మండలంలోని రాయాపాడు నుండి అనాజిపురం మీదుగా భువనగిరి జిల్లా కేంద్రానికి వెళ్లే మార్గంలో రాయాపాడు తండా వద్ద బ్రిడ్జి నిర్మాణం వెంటనే చేపట్టాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు రాజేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ చిన్నేరు వాగు దాటి రాయిపాడు గ్రామంతో పాటు ఇతర 10 గ్రామాల ప్రజలు తమ అవసరాలు కోసం భువనగిరి జిల్లా కేంద్రానికి వెళ్తారని, వీరితో పాటు జిల్లా కేంద్రానికి విద్యార్థులు, రైతులు ,కార్మికులు ,వివిధ పనుల నిమిత్తం వెళ్లాలంటే వాగు దాటడం కష్టంగా మారిందన్నారు.పది పదిహేను రోజుల నుండి కురిసిన భారీ వర్షాలకు చిన్నేరువాగు ఉధృతంగా ప్రవహిస్తుందని దీంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయన్నారు. గతంలో ఈ రోడ్డుపై బ్రిడ్జి నిర్మాణం చేపడతామని స్థానిక ఎమ్మెల్యే , ఎంపీలు పరిశీలించి వెళ్లారు తప్ప ఇప్పటివరకు బ్రిడ్జి నిర్మాణంపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలని డిమాండ్ చేశారు.

నర్సిరెడ్డి మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ -వలిగొండరూరల్

మండలంలోని చిత్తాపురం గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకులు కొల్లు నర్సిరెడ్డి మృతికి కారకులైన దోషులను కఠినంగా శిక్షించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. శుక్రవారం ఆయన మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి మాట్లాడుతూ నర్సిరెడ్డి మృతి పార్టీకి తీరని లోటని, ఆయన మృతికి కారకులైన దోషులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బోడ సుదర్శన్, పోలేపాక యాదయ్య ఎలగందుల అంజయ్య, బాలగొని సత్యనారాయణ, సలిగంజి వీరస్వామి, ఎల్లంకి మహేష్, బలికే మొగులయ్య,చెగూరి పాపయ్య,గాజుల యాదగిరి, యాస జనార్దన్ రెడ్డి,దొండ నర్సయ్య, గంగుల కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

82 వైన్ షాప్‌లకు గెజిట్ విడుదల

- 4 నుండి 18 వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణ
- 21న లాటరీ పద్ధతిలో కేటాయింపు

నవతెలంగాణ - భువనగిరి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిబిషన్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో 2023-25 సంవత్సరానికి యాదాద్రి భువనగిరి జిల్లాలో 82 వైన్ షాపులకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసినట్టు ఆ శాఖ జిల్లా అధికారి కె.నవీన్ కుమార్ తెలిపారు. శుక్రవారం జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నూతన పాలసీ షెడ్యూల్ దరఖాస్తులను ఈ నెల 4 నుండి 18 తేదీ 6 గంటల వరకు ఆయా ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో స్వీకరిస్తామన్నారు. జిల్లాలో 4 ఎక్సైజ్ స్టేషన్‌లో ఉన్నాయన్నారు. భువనగిరి పరిధిలో 27 షాపులు రామన్నపేట లో 23 షాపులు, ఆలేరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 21 మోత్కూరు పరిధిలో 14 షాపులు ఉన్నాయన్నారు. ఈ వైన్సులో 21 షాపులకు గౌడ కులస్తులకు ఏడు షాపులు ఎస్సీలకు ఒక షాపు ఎస్టీలకు రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకొని కేటాయించినట్టు తెలిపారు. దరఖాస్తు దారులు ఆధార్ కార్డు పాన్ కార్డు రెండు లక్షల రూపాయలు డిడి లేక చాలన్ రూపంలో చెల్లించాలన్నారు. మూడు ఫోటోలు, గౌడ్ ఎస్సీ ఎస్టీ లక్క కేటాయించిన షాపులకు దరఖాస్తు చేసేవారు వారు కుల ధ్రువీకరణ పత్రం అందించాలన్నారు. లేనిచో ఆగస్టు 31 లోపు సమర్పిస్తానని అండర్ టేకింగ్ ఇవ్వాలన్నారు.21 ఏండ్లునిండిన వారికే ఈ టెండర్లలో పాల్గొనే అవకాశం ఉందన్నారు. లాటరీలో పేరు వెళ్లినవారు సాయంత్రం లోపలపర్సంటేజ్ పది లక్షల రూపాయలు ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖకు చెల్లించాలన్నారు. మిగతా నగదు లేక బ్యాంక్ గ్యారంటీ ఒరిజినల్ లైసెన్స్ వచ్చిన తర్వాత అందించాలన్నారు. సందేహాల కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1 8 0 0 4 2 5 2 5 2 3 లో లేక, జిల్లా ఎక్సైజ్ అధికారి తో పాటు ఆయా ఎక్సైజ్ స్టేషన్లో సాంప్రదించాలని కోరారు.

చర్యలు తీసుకుంటాం

జిల్లాలోని బెల్ట్ షాపులు లేక మాదక ద్రవ్యాల అక్రమ రవాణాపై అమ్మకాలపై తమ దృష్టికి వస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరైనా వారికి ఎక్సైజ్ శాఖలో తోడ్పాటు అందించినట్టు లేక అక్రమ మద్యం అమ్మకాలపై తెలిసి చర్యలు తీసుకోకపోతే శాఖపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో స్టేషన్ హౌస్ అధికారులు బి నాగిరెడ్డి జి నాగ లత సిహెచ్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఆర్డీఓ జగన్నాథరావుకు సన్మానం

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ రెవెన్యూ డివిజన్ అధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆర్డీఓ జగన్నాథరావును శుక్రవారం పట్టణకేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గిరికటి నిరంజన్‌గౌడ్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్టీయు జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు చిన్నం బాలరాజు, మల్కాపురం సర్పంచ్ వెల్మర్తి యాదగిరి, ఉపసర్పంచ్ మల్కాజిగిరి కృష్ణ, నాయకులు మహేశ్‌గౌడ్, వెంకట్, అనిల్, శివశంకర్, శ్రీకాంత్, శ్రీశైలం పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాలు

నవతెలంగాణ-చౌటుప్పల్

పట్టణకేంద్రంలోని హనుమాన్‌నగర్‌లోని 10వ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. కౌన్సిలర్ కామిశెట్టి శైలజభాస్కర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. డెలివరీ అయిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు పట్టాలని సూచించారు. ఆరు నెలల వరకు తాగించాలని గర్భిణులు, బాలింతలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ ఎం.జ్యోతి, ఆయా సైదమ్మ, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

యాదాద్రి కొండపైకి ఆటోలను అనుమతించాలి

నవతెలంగాణ -భువనగిరిరూరల్



యాదాద్రి కొండపైకి వెళ్లేందుకు ఆటోలను అనుమతించాలని 300 మంది ఆటో కార్మికులు గత 498 రోజులుగా దీక్షలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండి.ఇమ్రాన్ అన్నారు. శుక్రవారం యాదాద్రి కొండపైకి వెళ్లేందుకు ఆటోలను అనుమతించాలని ఆటో కార్మికులు సుమారు 150 మంది యాదగిరిగుట్ట నుండి ర్యాలీగా వచ్చి కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం అదనపు కలెక్టర్ భాస్కర్ రావుకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ యాదాద్రి అభివృద్ధి పేరుతో కొండపైకి ఆటోలను వెళ్లనివ్వకుండా 300 మంది ఆటో కార్మికుల కుటుంబాల పొట్టలు రాష్ట్ర ప్రభుత్వం కొడుతుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గనబోయిన వెంకటేష్, సామల భాస్కర్, యాదాద్రి ఆటో యూనియన్ నాయకులు మన్సూర్ పాషా, గడ్డమిది దేవేందర్, బాకీ మొగలయ్య, యెషబోయిన నాగరాజు, ఆవుల సత్యం, కాళ్ళెం సిద్దులు, ఇస్తరి, బంగారి, వెంకటేష్, తోపాటు 100 మంది ఆటో కార్మికులు పాల్గొన్నారు.

ఎఫ్ఎల్ఎన్ కేంద్రాన్ని సందర్శించిన డీఈఓ

నవతెలంగాణ -ఆలేరుటౌన్



ఆలేరు పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్‌లో జరుగుతున్న ఎఫ్ఎల్ఎన్ శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖాధికారి నారాయణ రెడ్డి సందర్శించారు. ఉపాధ్యాయులకు ఆర్పీ లు ఇచ్చే శిక్షణ ను, ట్రైనింగ్ వీడియో ల ద్వారా పీపీటీలను చూసి అభినందించారు. ఈ శిక్షణను ఉపయోగించుకొని విద్యార్థుల్లో సామర్థ్యాలను పెంపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి రవీందర్ నాయక్ , కాంప్లెక్స్ హెచ్ ఎం.సూర్య నారాయణ , ఆర్పీలు తిరుపతి రెడ్డి, శ్రీధర్, శ్రీనివాస్, సంజీవ రెడ్డి, సీఆర్పీలు తిరుపతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

నవతెలంగాణ -భువనగిరి



రాహుల్ గాంధీ పై పెట్టిన పరువు నష్టం దావా కేసు తీర్పును సాకుగా చూపిస్తూ వేసిన అనార్హత వేటుపై సుప్రీంకోర్టు స్టే విధిస్తూ ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ కాంగ్రెస్ నాయకులు శుక్రవారం జిల్లా కేంద్రంలో బాణసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమైనదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్ ,నాయకులు పోతంశెట్టి వెంకటేశ్వర్లు కౌన్సిలర్లు ఖైరం కొండ వెంకటేష్ ,ఈరరపాక నరసింహ, పడిగల రేణుకా ప్రదీప్, నాయకులు చల్ల గురుకుల రఘుబాబు దర్గాయి హరిప్రసాద్, బర్రె నరేష్, మంగా ప్రవీణ్ ,తదితరులు పాల్గొన్నారు.

ముఠామేస్త్రిని హత్య చేసిన దుండగులు

- సంఘటనా స్థలాన్ని పరిశీలించిన డీసీపీ

నవతెలంగాణ -రామన్నపేట



వ్యవసాయ కూలీల ముఠామేస్త్రి దారుణ హత్యకు గురైన సంఘటన మండలంలోని నిధాన్ పల్లి గ్రామ శివారులో గురువారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ...సూర్యాపేట జిల్లా కాసరాబాదు గ్రామ పరిధిలోని జమునా నగర్ చెందిన వానరాశి లింగయ్య(46) వ్యవసాయ కూలీలకు కూలి పనులు చూపిస్తూ జీవన సాగిస్తున్నారు. అదే గ్రామానికి చెందిన 29 మంది మహిళా కూలీలు, ఏడుగురు పురుష కూలీలతో నెల రోజుల క్రితం వరి నాటు వేయడానికి మండలంలోని ఇంద్రపాల నగరానికి వచ్చి గ్రామ శివారులోని ఒక రైతు వ్యవసాయ క్షేత్రం వద్ద తాత్కాలిక గుడిసెలు వేసుకుని ఉంటున్నారు. వరి నాట్లు పూర్తి కావడంతో ఒకటి రెండు రోజుల్లో రైతుల నుంచి డబ్బులు వసూలు చేసుకుని వెళ్లి పోవాల్సి ఉంది. గురువారం రైతుల దగ్గర వరి నాట్లకు సంబంధించిన కూలి డబ్బులను వసూలు చేయడానికి టీవీఎస్ ఎక్సెల్ ద్విచక్ర వాహనంపై వెళ్లారు. సాయంత్రం వరకు తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఫోన్లు చేసిన అందుబాటులోకి రాలేదు. శుక్రవారం ఉదయం బోగారం గ్రామ శివారులోని వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లే బాటలో దారుణ హత్యకు గురయ్యారు. పొలానికి వెళ్లిన రైతులు లింగయ్య మృతదేహాన్ని గమనించి స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. స్థానిక సీఐ మోతీరాం, ఎస్సై లక్ష్మయ్య హుటాహుటినా సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. భువనగిరి డీసీపీ రాజేష్ చంద్ర, ట్రైనీ ఐపీఎస్ శివం ఉపాధ్యాయ సంఘటన స్థలానికి చేరుకొని హత్యకు గురైన వివరాలను స్థానిక పోలీసులను అడిగి తెలుసుకున్నారు. డాగ్ స్క్వాడ్, వేలిముద్రలను సంఘటన స్థలానికి తెప్పించి క్లూస్ సేకరించారు. లింగయ్యకు భార్య, ముగ్గురు కూతుర్లు, ఇద్దరు కుమారులు ఉన్నారు. లక్షల్లో ఉన్న కూలి డబ్బులు దొంగిలించడానికి బండ రాయితో మోది హత్య చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై లక్ష్మయ్య పేర్కొన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు.

అంగన్‌వాడీ పిల్లలకు బ్యాగులు పంపిణీ

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లింగారెడ్డిగూడెంలోని అంగన్‌వాడీ కేంద్రంలోని పిల్లలకు శుక్రవారం లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్కూల్ బ్యాగులను అంగన్‌వాడీ టీచర్ యు.జయలక్ష్మీ పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు బ్యాగులు అందజేసిన చౌటుప్పల్ లయన్స్ క్లబ్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా తొర్రునూరి లక్ష్మీ, అంగన్‌వాడీ పిల్లల తల్లులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేయాలి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి



బీఆర్ఎస్ బలోపేతం కోసం కార్యకర్తలు కృషి చేయాలని రాష్ట్ర నాయకులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని శివ రెడ్డి గూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో వందమంది కాంగ్రెస్ కార్యకర్తలు శుక్రవారం హైదరాబాదులోని కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో కాంగ్రెస్ నాయకులు నోముల మల్లారెడ్డి, నారి మహేష్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, వెంకటరెడ్డి, తిరుపతి అంజయ్య, పిల్లి రాజు ,వారాల శివప్రసాద్ రెడ్డి, పాములపర్తి శ్రీనివాస్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉపసర్పంచ్ నారి రాజేందర్, రైతు సంఘం నాయకులు వారాల రామచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పూర్ణాహుతితో .. ముగిసిన మహా చండీయాగం

- ఐదు రోజులుగా నిర్వహణ
- ఆలేరు అభివృద్ధికే చండీయాగం
- ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

నవతెలంగాణ యాదగిరిగుట్ట



యాదగిరిగుట్ట పట్టణంలోని గొంగిడి నిలయంలో నిర్వహిస్తున్న మహా చండీయాగం శుక్రవారం పూర్ణాహుతితో ముగిసింది .చివరి రోజు లలిత,రాజశ్యామల ,వారాహి ,కామాక్షి ,ఉగ్ర చండీ అమ్మవార్లకు విశేషాలు ఉగ్ర చండీ హోమం దశ మహా విద్యా హోమం మన్యు కల్ప హోమం నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతిలో 300 రకాల సుగంధ ద్రవ్యాల్ని సమర్పించారు.ఈ సందర్భంగా ఐదు రోజులు కార్యక్రమాల్ని దిగ్విజయంగా పూర్తి చేసిన కంచిపీఠ ఆస్థాన సిద్ధాంతి పాండురంగ శాస్త్రి, సుబ్రహ్మణ్య సిద్ధాంతి,తో పాటు 25 మంది మీద పండితులను ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి దంపతులు సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాగ ఫలితంతో ఆలేరు ప్రాంతం పాడిపంటలతో వృద్ధి చెందాలని కోరుకున్నామని వివరించారు. చివరి రోజు జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా సామూహిక అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

కాంధీశీకుల భూములను కాపాడాలి

టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామంలో కాంధీశీకుల 401 ఎకరాల భూములను అన్యాక్రాంతం కాకుండా చూడాలని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కలి ఐలయ్య యాదవ్ డిమాండ్ చేశారు. దండు మల్కాపురం గ్రామంలోని వివాదాస్పదమైన కాంధీశీకుల భూములను పరిశీలించారు. ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ సర్వే నెంబర్ 115 123 137 141 127 లలో కాంతిశికుల 400 ఎకరాల భూమి ప్రభుత్వం కేటాయించిన మహారాష్ట్రకు చెందిన వారు గత 70ఏండ్లుగా రాలేదని ఇప్పుడు తమే వారసులమని నిర్ధారణ కాకుండానే వారికి పట్టాలు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. జిల్లా కలెక్టర్‌ను బదిలీ చేయించడం, మునుగోడు ఉప ఎన్నికల్లో అధికార బీఆర్ఎస్ నాయకులకు అనుకూలంగా వివరించిన ఆర్డిఓ జగన్నాథ రావు చౌటుప్పల్ ఆర్డిఓగా తీసుకురావడం భూములను కాజేయడం కోసమే అని ఆరోపించారు. ఈ వార్తలపై జిల్లా మంత్రి వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గోస్కొండ వెంకటేష్, మండల పార్టీ నాయకులు నల్ల పర్వతాలు యాదవ్, మారగోని అశోక్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, కందగట్ల మురళి, తడక కోటేశ్వర్, దేవ నగేష్ ఇతరులు పాల్గొన్నారు.

నేడు రైతుబీమా దరఖాస్తు స్వీకరణ గడువు ముగింపు

నవతెలంగాణ-నాగారం

రైతు బీమా పథకం కోసం రైతులు దరఖాస్తు చేసుకునే గడువు నేటితో ముగుస్తుందని వ్యవసాయ అధికారి పి.గణేష్ తెలిపారు. మండలపరిధిలో అన్ని గ్రామాలలో అన్ని గ్రామాల రైతులు 2023 సంవత్సరం బీమా కోసం జూన్ 18 తేదీ వరకు వచ్చిన కొత్త పట్టాదారు పాసుపుస్తకాల రైతులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.దరఖాస్తు చేసే అభ్యర్థులు పాస్ పుస్తకం, ఆధార్‌కార్డు, నామిని ఆధార్‌కార్డు, దరఖాస్తు వివరాలతో మండలకేంద్రంలోని రైతువేదికలో మండల వ్యవసాయశాఖాధికారికి నేరుగా అందజేయాలని కోరారు.ఈ అవకాశాన్ని మండల ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

చింతలపాలెం : 6వ విడత రైతుబీమా పథకానికి దరఖాస్తు తేదీ నేటితో ముగుస్తుందని ఇన్‌చార్జి మండల వ్యవసాయఅధికారి శ్రీనివాస్‌గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.చివరి తేదీ ఆగస్ట్ 5 వరకు మాత్రమే ఉన్నందున రైతుల ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు.2023 పట్టాదారు పాసు పుస్తకం, ధరణిలో డిజిటల్ సంతకమై 18 జూన్ 2023వ తేదీ పాస్‌బుక్ వచ్చిన రైతులు మాత్రమే అర్హులని తెలిపారు.కావాల్సిన పత్రాలు దరఖాస్తుఫారం, రైతుఆధార్‌కార్డు, నామిని ఆధార్‌కార్డు, రైతుపట్టాదారు పాసుపుస్తకం లేదా 18 జూన్ 2023వ తేదీ వరకు డిజిటల్ సంతకమై ఆన్‌లైన్ పేపర్ 18 ఏండ్లు నిండి 59 ఏండ్లలోపు ఉండాలన్నారు.14 ఆగస్టు 1964 నుండి 14 ఆగస్టు 2005 తేదీ మధ్యలో పుట్టినరైతులు మాత్రమే రైతుబీమాకు అర్హులని, పూర్తి వివరాలకు వ్యసాయ కార్యాలయంలోని వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని తెలిపారు.



మృతుల కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-నాగారం

మండల కేంద్రానికి చెందిన శీలం రాములు రామక్క శ్రీను బుధవారం రాత్రి ఇంటి గోడ కూలి మృతి చెందారు.వారి భౌతికయాలకు శుక్రవారం పలువురు పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం పలువురు మాట్లాడుతూ ప్రభుత్వం వారి పిల్లల భవిష్యత్‌కు రూ.50 లక్షల ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి విద్యాభవిష్యత్‌కు ప్రభుత్వమే బాధ్యత తీసుకోవాలన్నారు.యుద్ధప్రాతిపదికన ఇంటి నిర్మాణం చేసి ఇవ్వాలని సూచించారు ప్రగాఢ సానుభూతి తెలిపారు.సానుభూతి వ్యక్తం చేసిన వారిలో టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి అన్నెపర్తి జ్ఞానసుందర్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు సంకినేని వరుణ్‌రావు,పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా మండల కేంద్రానికి చెందిన శీలం రాములు రామక్క శ్రీను మృతదేహాన్ని ఎంపీపీ కూరంమణివెంకన్న, వైస్‌ఎంపీపీ గుంటకండ్ల మణిమాల ఇరువురు కలిసి పూలమాలలేసి నివాళులర్పించారు అనంతరం వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.సానుభూతి వ్యక్తం చేసిన వారిలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని అంబయ్య, మండల నాయకులు చిప్పలపల్లి సోమయ్య,తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

లింగగిరి ఒకటవ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీపీ గూడెపు శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ ముర్రుపాలు మొదటి బిడ్డ టీకా అని తల్లిపాల ప్రాముఖ్యత గుర్చి వివరించారు. ఎంపీటీసీ విజయలక్ష్మి, గర్భిణులు తీసుకోవాల్సిన పౌష్టికాహారం గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ లబ్దిదారులు, అంగన్వాడీ టీచర్లు, అంగన్వాడీ హెల్పర్లు, ఆశావర్కర్స్, తదితరులు పాల్గొన్నారు.



రాహుల్‌గాంధీకి సూరత్ కోర్టు స్టే ఇవ్వడం పట్ల హర్షం

నవతెలంగాణ-తిరుమలగిరి

రాహుల్‌గాంధీకి సూరత్ కోర్టు స్టే ఇవ్వడం పట్ల కాంగ్రెస్ ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండలఅధ్యక్షులు ఎలిసోజు నరేష్, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షులు పేరాల వీరేష్, మైనార్టీ సెల్ తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు ఎండి హాఫిజ్, సోషల్‌మీడియా కన్వీనర్ కొత్తపల్లిఉపేందర్, ఎస్సీ సెల్ కన్వీనర్ రవి, ఎస్టీసెల్ అధ్యక్షులు ప్రసాద్, రామోజీ తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల అరెస్టులను ఖండించాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

తమ హక్కుల సాధన కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో ఆందోళన చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల అరెస్టులను ప్రతిఒక్కరూ ఖండించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్ అన్నారు.శుక్రవారం స్థానిక పోలీసుస్టేషన్‌లో కార్మికులకు సంఘీభావం తెలిపి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సీఐటీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె.అసన్‌మియా, కొప్పులవీరారెడ్డి, వెంకట్‌రెడ్డి, కనకయ్య, ఎల్లమ్మ, సత్యనారాయణ,సీహెచ్.శ్రీను, నాగరాజు, సైదులు,



హుజూర్‌నగర్‌లో...

పున్నయ్య, రంగారెడ్డి, వెంకటేశ్వర్లు, నవీన్ ,రామయ్య, కోటయ్య,నాగరాజు, కొండలు, శ్రీనివాసరెడ్డి, అంజయ్య,రత్నం, సరిత ఇందిరమ్మ, ఆంజనేయులు, శ్రావణి,మరియమ్మ,నాగేశ్వర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి :చలో అసెంబ్లీ నేపథ్యంలో ముందస్తుగా గ్రామపంచాయతీ కార్మికులు, రెండో ఏఎన్ఎంలు, మున్నూరు కాపు సంఘం నాయకులను శుక్రవారం అరెస్ట్ చేశారు.మున్నూరు కాపు సంఘం నాయకులను



మునగాలలో...

అర్వపల్లి పోలీసులు అరెస్ట్ చేసి ఆ తర్వాత విడుదల చేశారు. రెండో ఏఎన్ఎంలు విజయశాంతి, నాగరాణి, గ్రామపంచాయతీ కార్మికులు దిర్శనపు వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి, రాజేష్ అరుణ్ శ్రీను యాదగిరి రాజా రాములు ఉన్నారు.

ఆత్మకూర్‌ఎస్ :గ్రామపంచాయతీ కార్మికులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు.అరెస్టు చేయడాన్ని పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా జేఏసీ నాయకులు తన్నీరు వెంకన్న, సైదులు ఖండించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బండారు సైదులు, ప్రసాద్, పవన్, పీటర్,శ్రీను, ప్రవీణ లింగానాయక్, వెంకన్న, వీరయ్య,అంజయ్య, శేఖర్, సంతోష, నాగమ్మ భిక్షం,లచ్చయ్య, రంగయ్య పాల్గొన్నారు.

చింతలపాలెం: ముందస్తు అరెస్టులు సరికాదని గ్రామపంచాయతీ కార్యదర్శుల మండల అధ్యక్షుడు షేక్ దస్తగిరి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పై రాష్ట్ర కార్యాలయంలో చేపట్టే నిరుద్యోగ దీక్షకు బయలు దేరిన వారిని వెళ్లకుండా పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారన్నారు.అరెస్టయిన వారిలో షేక్ జానిమియా, పద్మ ఉన్నారు.

మునగాల: గ్రామపంచాయతీ కార్మికుల అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం హెచ్చరించారు.శాంతియుతంగా సమ్మె చేస్తున్న కార్మికులను శుక్రవారం పోలీసులు అరెస్ట్ చేయడాన్ని ఖండించారు.తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 30 రోజులుగా సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టిం చుకోపోవడం విడ్డూరంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు బండారు గురవమ్మ, ఎల్.నాగార్జున, తిరపయ్య, వసరం, భిక్షం, వెంకన్న, విమల, రేణుక, ఎల్లమ్మ, తదితరులు



మోతెలో...

పాల్గొన్నారు.

మోతె: అక్రమ అరెస్టులను ఖండిస్తున్నామని గ్రామపంచాయతీకార్మికుల సంఘంజిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల రవిచంద్ర అన్నారు.పాలకుర్తిలోని పంచాయతీరాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ క్యాంపు కార్యాలయం ముట్టడికి బయల్దేరుతుండగా స్థానిక పోలీసులు వారిని అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.అరెస్టయిన వారిలో మండల ఉపాధ్యక్షులు ఐతపోయిన పరుశరాములు,గౌరవ సలహాదారులు టి.అక్కులయ్య, జలగం తిరుపతయ్య, పొడపంగి లక్ష్మీనారాయణ,కోటేశ్, రేణుక, నాగమణి ఉన్నారు.



నేరేడుచర్లలో...

తల్లిపాలు బిడ్డకు శ్రేష్టం

నవతెలంగాణ-పాలకవీడు

మండలంలోని బొత్తలపాలెం అంగన్వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ జాతీయ ప్రపంచ దేశాల్లో కూడా తల్లిపాలు శ్రేష్టమైనవని బిడ్డకు వజ్రాయుధం లాంటిదని ప్రకటించారని తెలిపారు. బిడ్డ పుట్టగానే ముర్రు పాలు తాగించాలని, తల్లిపాలు అమృతం లాంటివని తల్లిపాలను బిడ్డకు మూడేళ్లపాటు తాగించాలని తద్వారా బిడ్డ లో ఇమ్యూనిటీ శక్తి పెరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఉప్పెల్లిబాబు, సీపీఐ(ఎం) మండలకార్యదర్శి కందగట్ల అనంత ప్రకాశ్, అంగన్వాడీ టీచర్లు దేవరకొండ జానకమ్మ, కందగట్ల ప్రేమలత, ఆశావర్కర్లు పిన్నెల్లిజ్యోతి, ఊటుకూరి నాగసుకన్య, పోతుగంటి మాధవి,పొలకట్ల సుజాత పాల్గొన్నారు.

నేరేడుచర్ల : నేరేడుచర్ల మండలం నర్సయ్యగూడెం గ్రామంలో అంగన్వాడీకేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు.కార్యక్రమానికి 5 వార్డు కౌన్సిలర్ అలకసరిత హాజరై తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు.ఈ సమావేశంలో అంగన్‌వాడీ టీచరు విజయ, ఆశావర్కర్ ఉదర.రమణ తల్లులు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.



పాలకవీడులో...

సాగర్ నీటిని విడుదల చేయాలి

నవతెలంగాణ-కోదాదరూరల్

రాష్ట్రంలో రైతుల గోడు ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, వర్షాకాల సీజన్ మొదలై నెలరోజులు గడుస్తున్నా నేటికీ సాగర్ ఎడమ కాలువ నీటిని రైతులకు విడుదల చేయడం లేదని, వెంటనే విడుదల చేయాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఓరుగంటి ప్రభాకర్ డిమాండ్ చేశారు.శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.కేసీఆర్ ప్రభుత్వం ఎన్నికల సమీపిస్తున్నందున ఎన్నికల స్టంట్‌తో రుణమాఫీ ప్రకటన చేస్తుందని, రైతులకు చేసిందేమీ లేదన్నారు.ఏకకాలంలో రుణమాఫీని అమలు చేయాలని కోరారు.నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారులకు మౌలిక సదుపాయాలు లేకుండా పంపిణీ చేశారన్నారు. ప్రభుత్వం వెంటనే లబ్దిదారులకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో గత ఎన్నికల్లో హామీ ఇచ్చి మోతే మండలానికి పాలేరు నుండి లిఫ్ట్ ద్వారా మీరు అందిస్తామని ఎన్నికల హామీలు చెప్పి నేటికీ మర్చిపోయారని బీఆర్ఎస్ నేతలు గత ఎన్నికల హామీలు మరిచి అభివృద్ధి చేశారని ఆర్భాటం



చేస్తున్నారని ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యం పడకేసిందని ప్రతి గ్రామపంచాయతీలో నిధుల కొరతతో అనేక రకాల ఇబ్బందులు ఉన్నాయన్నారు.తెలుగుదేశం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నంబూరు సూర్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దళిత బందు పేరుతో రైతుబంధు పేరుతో ప్రజల్ని మోసగిస్తున్నారన్నారు.ఎన్నికలు సమీపిస్తుండటంతో మాటల గారడీ చేస్తూ ప్రజలని మభ్యపెడుతూన్నారని ఆరోపించారు.ప్రభుత్వానికి మద్యంపై ఉన్న శ్రద్ధ సాగినీటిపై లేదన్నారు.ఈ సమావేశంలో మోతె మండల అధ్యక్షులు దోసపాటి రాములు, చిలుకూరు మండల అధ్యక్షులు సాతులూరి గురవయ్య, అనంతగిరి మండల కన్వీనర్ చేపల శ్రీనివాస్, నల్లగొండ పార్లమెంట్ ఉపాధ్యక్షులు కొల్లు నర్సయ్య,చిలుకూరు వైస్‌ఎంపీపీ జన్నపనేని జానకి కృష్ణారావు,మోతె మండల ప్రధానకార్యదర్శి నాగిరెడ్డి వెంకటరెడ్డి ,నడిగూడెం మండల ప్రధానకార్యదర్శి పల్లపు నాగేశ్వర్‌రావు, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు శ్రీమన్నారాయణ, సైదిరెడ్డి,బీసీ సెల్ నాయకులు సైదులు, ఎస్టీ సెల్‌నాయకులు జీవులనాయక్, భాస్కర్,సైదులు,దుర్గారావు, పల్లపు, నాగేశ్వర్‌రావు, మైకునాగులు, తామస్, తదితరులు పాల్గొన్నారు.

రైతును రారాజును చేయడమే కేసీఆర్ లక్ష్యం

నవతెలంగాణ-తుంగతుర్తి



రైతును రారాజు చేయడమే సీఎం కేసీఆర్ లక్ష్యమని బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు.శుక్రవారం సూర్య తండాలో సర్పంచ్ యాకునాయక్ ఆధ్వర్యంలో రైతులకు రుణమాఫీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మోహన లాల్, రామ్దన్, గిరిజన మహిళలు పాల్గొన్నారు.

తల్లిపాలు శ్రేష్ఠం

నవతెలంగాణ-ఆలేరురూరల్

పుట్టిన పిల్లలకు తల్లిపాలు పట్టించినట్లయితే ఆరోగ్యం శ్రేష్ఠంగా ఉంటుందని అంగన్వాడి టీచర్ బోడ యాదలక్ష్మి అన్నార.ు శుక్రవారం మండలంలోని శర్బనాపురం గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం సభ తల్లులతో నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లల చేత అక్షరాభ్యాసం చేయించారు. గర్భిణులు ఆకుకూరలు ఎక్కువగా తీసుకున్నట్లయితే ఆరోగ్యవంతంగా ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాములు తల్లులు కల్పన, మౌనిక,భాగ్య, కవిత,లావణ్య తదితరులు పాల్గొన్నారు.

ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

నవతెలంగాణ-తుర్కపల్లి

మండలంలోని వీరారెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ జక్కుల శ్రీవాణి వెంకటేష్ యాదవ్ నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు విద్యార్థులకు వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు శీను సార్, స్వప్న మేడం ఏఎన్ఎం అలివేలు, ఆశ వర్కర్లు మాధవి బాలమణి పాల్గొన్నారు.

ఆగమ్మకు నివాళులు

నవతెలంగాణ-ఆలేరురూరల్

మండలంలోని రాఘవపురం గ్రామానికి చెందిన కుడుదూల ఆగమ్మ అనారోగ్యంతో మరణించగా శుక్రవారం ఆలేరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కుడుదుల నగేష్ ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి టీకాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-తుర్కపల్లి

ఉచిత గాలికుంటు వ్యాధి టీకాలు, నట్టల నివారణ మందులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ సోక్కుల మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండలం పల్లె పహాడ్ గ్రామంలో గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు వైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి టీకాలు, నట్టల నివారణ మందులను పంపిణీ చేయనున్నట్లు, అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు, టీకాల వల్ల కలిగే లాభాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మోహన్ బాబు నాయక్, పశు వైద్యాధికారులు డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ జనార్దన్ ,పశు వైద్య సిబ్బంది ఎన్ శేఖర్, వి శేఖర్, ఎన్ రాఘవేందర్, ఎండి శంషుద్దీన్, పెండెం ప్రవీణ్, గోపాలమిత్రలు హర్ష, మహేష్, కర్ణాకర్ ,పశుమిత్రలు కావ్య, శ్రీలత, లలిత, రైతులు ,తదితరులు పాల్గొన్నారు.

స్లాట్‌బుకింగ్ పత్రాలు పంపిణీ

నవతెలంగాణ-ఆలేరు రూరల్

ఆలేరు శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి చేపట్టిన మహేంద్ర యువసేన ఆధ్వర్యంలో యువతకు ఉచిత డ్రైవింగ్ లైసెన్సు పంపిణీ కార్యక్రమం లో భాగంగా శుక్రవారం మండలంలోని కొలనుపాక గ్రామంలో గ్రామపంచాయతీ ముందు యువతకు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్, మదర్ డెయిరీ డైరెక్టర్ సోమిరెడ్డి స్లాట్ బుకింగ్ పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు జంగస్వామి, విద్యా కమిటీ చైర్మన్ రాజబోయిన కొండల్ ,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మామిడాల నరసింహులు, పిఎసిఎస్ డైరెక్టర్ మల్లేష్ ,మండల నాయకులు దూసరి గణేష్ యువత తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రి పరిరక్షణ చర్యలు చేపట్టాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణ కేంద్రంలోని సిహెచ్‌సి ఆరోగ్య కేంద్రం ప్రభుత్వాసుపత్రి, పరిరక్షణ చర్యలు చేపట్టాలని బీజేపీ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్ కోరారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆస్పత్రిని సందర్శించి మాట్లాడారు. 30 పడకల ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిని 15 పడగలకు కుదించడం సిగ్గుచేటన్నారు. ఆసుపత్రి సిబ్బంది సమయపాలన పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జహంగీర్, రాఘవేంద్ర, మల్లయ్య, నందం, సిద్దులు, మురళి, గంగేష్,సందీప్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

శ్రీ మత్స్యగిరి ఆలయహుండీల లెక్కింపు

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామీ ఆలయంలో గల హుండీలను లెక్కించగా 4 నెలల 12 రోజులకు గాను 14,46,646/-పద్నాలుగు లక్షల నలభై ఆరువేల ఆరువందల నలభై ఆరు రూపాయల ఆదాయము వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి మోహన్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ భువనగిరి డివిజన్ పరిశీలకులు సుమతి, ఆలయ అర్చకులు,సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

50 స్టేషన్ల పునరాభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-భువనగిరి రూరల్



అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని 50 రైల్వే స్టేషన్లకు పునరాభివృద్ధి పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేయనున్నట్లు, అందులో భాగంగా యాదాద్రి రైల్వే స్టేషన్ కు శంకుస్థాపన చేయనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ముఖ్య ప్రజా సంబంధాల అధికారి సి హెచ్ రాకేష్ శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ లో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో 21 స్టేషన్లు, ఆంధ్రప్రదేశ్‌లో 15 స్టేషన్లు, మహారాష్ట్రలో 13 స్టేషన్లు, కర్నాటకలో 1 స్టేషన్ ఉన్నాయనీ, మొత్తం 50 స్టేషన్లకు కలిపి దాదాపు రూ. 2,079.29 కోట్ల ఖర్చుతో ఈ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. రైల్వే స్టేషన్‌లను ప్రపంచ స్థాయి స్థానాలుగా తీర్చిదిద్దే పనులు దేశవ్యాప్తంగా శరవేగంగా జరుగుతున్నాయనారు. ఈ ప్రయత్నాన్ని తదుపరి స్థాయికి తీసుకెళ్ళ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 06 ఆగస్టు 2023న దేశవ్యాప్తంగా అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద 508 రైల్వే స్టేషన్ల అభివృద్ధికి శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని 4 రాష్ట్రాలలో విస్తరించిందనారు. అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ పథకంలో రూపొందించబడిన ప్రణాళిక ప్రకారం సౌకర్యాలలో అనవసర నిర్మాణాలను తొలగించడం ద్వారా రైల్వే స్టేషన్‌లకు సాఫీగా యాక్సెస్, మెరుగైన లైటింగ్, మెరుగైన సర్క్యులేటింగ్ ప్రాంతం, అప్‌గ్రేడ్ చేసిన పార్కింగ్ స్థలం, దివ్యాంగులకు అనుకూలమైన మౌలిక సదుపాయాలు, గ్రీన్ ఎనర్జీని ఉపయోగించడం ద్వారా పర్యావరణ అనుకూల వంటి సదుపాయాలు స్టేషన్ డిజైన్ కల్పించనున్నట్లు తెలిపారు. స్టేషన్లను 'సిటీ సెంటర్స్'గా అభివృద్ధి చేయడం, నగరం యొక్క రెండు వైపుల ఏకీకరణ, స్టేషన్ భవనాల అభివృద్ధి/పునరాభివృద్ధి, ఆధునిక ప్రయాణీకుల సౌకర్యాల ఏర్పాటు, ట్రాఫిక్ సర్క్యులేషన్ మరియు ఇంటర్-మోడల్ ఇంటిగ్రేషన్, ప్రయాణీకుల మార్గదర్శకత్వం కోసం ఏకరీతి , చక్కగా రూపొందించబడిన సంకేతాలతో పాటుగా మాస్టర్ ప్లాన్‌లో తగిన ఆస్తి అభివృద్ధిని అందించడం జరుగుతుందని, ల్యాండ్‌స్కేపింగ్, స్థానిక కళ %&% సంస్కృతి ప్రతి పంపించిన నర్మాణాలు చేపట్టనున్నట్లు తెలిపారు. కాగా శుక్రవారం ఆగస్టు 04, 2023న రైల్ నిలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ మాట్లాడుతూ జోన్ పరిధిలో చేపట్టనున్న అమృత్ భారత్ స్టేషన్లు రైలు వినియోగదారులకు నూతన అనుభూతిని అందిస్తాయని అన్నారు.

కొనసాగుతున్న జీపీ కార్మికుల సమ్మె

నవతెలంగాణ-ఆలేరురూరల్

మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు జిపి కార్మికుల సమ్మె 30 రోజుకు చేరుకున్న సందర్భంగా జేపీసీ మండల అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వానికి సమ్మె చేస్తున్న ఏమాత్రం జాలి గుణం లేదా అని ప్రశ్నించారు ప్రభుత్వం నిర్ణయం తీసుకోకుంటే సమ్మె ఆగదు అని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో జిపి కార్మికులు యాదయ్య, దివ్య ,జాంగిర్, యాకుబ్, బాబు, లక్ష్మీ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి పోర్ట్ ప్రమాణ స్వీకారం

నవతెలంగాణ-భువనగిరి

రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి కోర్టు 2023 - 24 సంవత్సరం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. 31 50 అధ్యక్షులు బుసిరెడ్డి శంకర్ రెడ్డి..ముఖ్య అతిథులుగా విచ్చేసి నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. అధ్యక్షులుగా మందడి వెంకటరెడ్డి, కార్యదర్శిగా సాబన్ కార్ వెంకటేష్, కోశాధికారి బింగి నరేష్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోటరీ ఎన్నో సంవత్సరాలుగా చేస్తున్న సేవలను గుర్తు చేశారు భువనగిరి క్లబ్ వారు సామాజిక సేవా కార్యక్రమాలు సేవలు చేయాలని అన్నారు ఈ కార్యకమంలో అసిస్టెంట్ గవర్నర్ కుక్కల కొండ నిమ్మయ్య, న్యూ క్లబ్స్ చైర్మన్ జూన్ 2 ఎంపల్ల బుచ్చిరెడ్డి గారు, ఫౌండేషన్ చైర్మన్ జూన్ 2 గడ్డం జ్ఞాన ప్రకాశ్ రెడ్డి గారు, అసిస్టెంట్ గవర్నర్ చెన్న లక్ష్మణ్ గారు, మాజీ అసిస్టెంట్ గవర్నర్ దిడ్డి బాలాజీ గారు, ఫకీర్ కొండల్ రెడ్డి, పడమటి జగన్ మోహన్ రెడ్డి, గారు దీకొండ వెంకటేష్, ఆముద బాలరాజ్, ఓరుగంటి రమేష్, కీసర ఉపేందర్ రెడ్డి రంగ భరత్, వారాల రామకృష్ణారెడ్డి, చిలుకూరు బలరామిరెడ్డి, పాల్గొన్నారు.

సంజయ్‌ని కలిసిన నర్సయ్య,హరిశంకర్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి గా పదవి బాధ్యతల స్వీకరించిన బండి సంజయ్‌ను శుక్రవారం కరీంనగర్ భువనగిరి మాజీ ఎంపీడాక్టర్ బూర నర్సయ్య గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుదగాని హరిశంకర్ గౌడ్ ఢిల్లీలో ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఏఎన్ఎంలను వెంటనే రెగ్యులరైజ్ చేయాలి

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

పురపాలక కేంద్రంలో శుక్రవారం సెకండ్ ఏఎన్ఎం లను రెగ్యులర్ చేయాలని రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపుమేరకు అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన సెకండ్ ఆధ్వర్యంలో అక్రమంగా అరెస్టు చేసి స్థానిక పిఎస్‌లో నిర్బంధించారు. సందర్భంగా ఏఎన్ఎం నాయకురాలు ఆర్.జానకి మాట్లాడుతూ 16ఏండ్లుగా ప్రజాక్షేత్రంలో సేవ చేస్తూ కరోనా కష్టకాలంలో కూడా ప్రాణాలకు తెగించి పనిచేస్తున్న మమ్మల్ని ఇంకా ప్రభుత్వం గుర్తించకపోవడం బాధాకరమైన విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.నీలమ్మ, ,ఎస్అనురాధ, రేణుక, గీత, సునీత, సంధ్యారాణి, మహాలక్ష్మి, సునీత, తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతపై అవగాహన

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో శుక్రవారం మహిళ సాధికారిత పై ,ఆలేరు ప్రాజెక్టు సెక్టార్ స్థాయి అంగన్వాడి టీచర్లకు, మహిళా సాధికారిక బృందం హాజరై అవగాహన సదస్సు నిర్వహించారు. డీ హెచ్ఈ డబ్ల్యూ అధికారులు నికిత, భార్గవి, మనీషా, తల్లిపాల వారోత్సవంలో భాగంగా అంగన్వాడి టీచర్లు తీసుకోవాల్సిన తగు జాగ్రత్త సూచనలు వివరించారు. గర్భిణీ స్త్రీలకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న అభివృద్ధి , సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ ఉమారాణి , అంగన్వాడి టీచర్లు శారద, ఆయాలు స్వరాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-ఆలేరురూరల్

ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ రైతులకు రుణమాఫీ చేసిన సందర్భంగా మండలంలోని మందనపల్లి గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సుంచు మహేందర్ ఆధ్వర్యంలో గ్రామ రైతులు పెద్ద ఎత్తున శుక్రవారం సీఎం కేసీఆర్ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాండరి ,ఉప సర్పంచ్ జంపాల సత్యనారాయణ ,మాజీ పాల సెంటర్ చైర్మన్ వీరస్వామి, పార్టీ కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతు రుణాలు మొత్తం మాఫీ చేయాలి

నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావుకి రైతులపై ప్రేమ చిత్తశుద్ధి ఉంటే రైతులు తీసుకున్న రుణాలను మొత్తం మాఫీ చేయాలని భువనగిరి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేశం ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. గురువారం భువనగిరిలో బ్లాక్ కాంగ్రెస్ నాయకుల కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు రైతులు 2018 సంవత్సరం వరకు తీసుకున్న రుణాలు మాత్రమే మాఫీ చేయడం ఆ తరువాత తీసుకున్న రైతులకు మాఫీ చేయకపోవడం చేతకానితనానికి నిదర్శనమని విమర్శించారు. రుణమాఫీ జాబితాలో లేని రైతులు రుణమాఫీ వర్తించని రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు ఎండి అవైస్ చిస్తి కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఎండిమజార్, అబిద్ ఆలీ, ఎడ్ల శ్రీనివాస్, చిన్నం శ్రీనివాస్, చిరంజీవి, పిట్టలవెంకటేశం పాల్గొన్నారు.



హైకోర్టు జడ్జి సుజనకు ఘనసన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణానికి చెందిన హైకోర్టు జడ్జి కల సికం సృజనను ఇటీవల పదవి బాధ్యతలు స్వీకరించగా , శుక్రవారం ఆలేరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు రావుల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో హై కోర్టు లో, మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు నాగారం అంజయ్య, గొట్టిపాముల బాబురావు, కేశవ రెడ్డి, డప్పు వీరాస్వామి పాల్గొన్నారు.

రామచంద్రయ్యకు ఘననివాళి

నవతెలంగాణ-ఆలేరురూరల్

అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారి దేశెట్టి రామచంద్రయ్యకు శుక్రవారం మండలంలోని కొలనుపాక గ్రామంలో పార్టీ ఆధ్వర్యంలో సంతాప సభను నిర్వహించి చిత్రపటానికి నివాళులర్పించారు .ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సోమయ్య , గ్రామ కార్యదర్శి గడ్డం నాగరాజు, నాయకులు మామిడాల బాలమల్లేష్, ప్రవీణ్ ,క్రాంతి ,భానుచందర్ ,సురేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంపై అవగాహన

నవతెలంగాణ-ఆలేరురూరల్

మండలంలోని శారాజీపేట, కొల్లూరు, ,టంగుటూరు, మందనపల్లి, కంది గడ్డ తండా గ్రామాల్లో ఈవీఎం పై ఓటుపై ఏపీఎం మీనా ఓటర్లకు అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు బండ పద్మ పర్వతాలు, కోటగిరి జయమ్మ ,కట్ట సమరసింహారెడ్డి ,కోటగిరి పాండరి ,వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్ , గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం వెంకట పాపిరెడ్డి, సీసీలు సరస్వతి,స్వామి పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

నవతెలంగాణ-పెద్దవూర

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని బుసిరెడ్డి ఫౌండేషన్ సభ్యులు అనిల్ కుమార్, సర్పంచి సుంకిరెడ్డి ప్రభావతి సంజీవరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని చింతపల్లి గ్రామంలో పర్యావరణ పరిరక్షణకై గ్రామంలో మొక్కల పంపిణీ చేశారు. పర్యావరణాన్ని పరిరక్షించుకొని మానవాళి అభివృద్ధికి తోడ్పడుదాం.ప్రతి ఒక్క మొక్క అమ్మతో సమానం అని గ్రామస్తులకు సూచించారు. అనంతరం ఫౌండేషన్ సభ్యులు ఇంటింటా పండ్ల మొక్కలతో, జ్యూట్ బ్యాగులు పంపిణీ చేశారు.

ఎస్సై సంపత్‌ను కలిసిన సైదులు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

విజయపురి టౌన్ నూతన ఎస్సైగా సంపత్‌గౌడ్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా నందికొండ మున్సిపాలిటీ 8వ వార్డు బీఆర్ఎస్ అధ్యక్షులు కోట్ల సైదులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతం పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ మంద రఘువీర్, మహిళ అధ్యక్షురాలు మంద శాంతకుమారి, నాయకులు చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బీజేపీ పట్టణ అధ్యక్షుడు పల్సర్ శ్రీనుగౌడ్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ బాలాజీకి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో అర్హులైన వారికి పింఛన్ ఇవ్వాలని, అవసరమున్న చోట మురికి కాలువలు నిర్మించాలని డిమాండ్ చేశారు. మిషన్ భగీరథ పైప్ లైన్ వేసిన నిరుపయోగంగా ఉంటుందని, వెంటనే స్పందించి పట్టణ ప్రజలకు మంచినీటిని సరఫరా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గుడిగుంట్ల సాయన్న, జిల్లా డాకయ్య, తాటికొండ రామ్మూర్తి, పాలడుగు నగేష్, అప్పం అంజయ్య, నారగోని వెంకటేశ్వర్లు, నాగచంద్రు, శ్యామ్‌రెడ్డి, చంద్రమోహన్ పాల్గొన్నారు.

విలేకరికి పరామర్శ

నవతెలంగాణ-త్రిపురారం

త్రిపురారం మడలం బొర్రయపాలెంకు చెందిన పత్రికా విలేకరి గద్దల లక్ష్మణ్ ఇటీవల అనారోగ్యంతో ఇబ్బంది పడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఇంటికి వచ్చాడు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుందూరు జయవీర్‌రెడ్డి వెళ్లి పరామర్శించి మనోధైర్యం తెలియజేసిన ఆరోగ్య విషయం అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట. మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, కార్యనిర్వహక అధ్యక్షుడు బిట్టు రవి కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాస్కర్‌నాయక్, ఎంపీపీ సలహాదారు అనుముల శ్రీనివాస్‌రెడ్డి తదితులున్నారు.

వందేభారత్ ట్రైన్‌పై రాళ్లు విసిరిన ముగ్గురి అరెస్టు

నవతెలంగాణ-మిర్యాలగూడ



వందేభారత్ సూపర్ ఫాస్ట్ ట్రైన్ పై రాళ్లు విసిరిన మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ముగ్గురిని అరెస్ట్ చేసినట్టు రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఇన్స్‌పెక్టర్ ఇంగ్లీ తెలిపారు. శుక్రవారం స్థానిక ఆర్పిఎఫ్ ఔట్ పోస్టులో ఆయన వివరాలు వెల్లడించారు. ఈ నెల 2న రాత్రి 9.33గంటలకు రాళ్లు విసరగా సి /11కోచ్ సీట్ నెంబర్ 3, 4 అద్దాలు ధ్వంసమయ్యాయి. ఈ విషయం సీసీ ఫుటేజ్ లో నమోదు కాగా గుంటూరు డివిజన్ దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఆర్పిఎఫ్ అధికారులను దర్యాప్తు జరపాల్సిందిగా ఆదేశించారు. రైల్వే యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. రైల్వే 115./5కిలో మీటర్ వద్ద ముగ్గురు అనుమానితులను విచారించగా మధ్యప్రదేశ్ రాష్ట్రం రైసన్ జిల్లా గేహరాత్ గంజ్ తాలూకా దేహగావున్ గ్రామానికి చెందిన మనోజ్, అదే రాష్ట్రం అదే గ్రామానికి అభిషేక్, యశ్వంత్ మీనాలు భోజనం తర్వాత వారు నివాసం ఉంటున్న ప్రకాష్ నగర్ లోని ఇంటి నుండి బయటకు వచ్చి ఎఫ్సిఐ గూడ్స్ సైడింగ్ వద్ద కూర్చుని పోటీ పడుతూ యశ్వంత్ మీనా సమక్షంలో మనోజ్, అభిషేక్ లు రాళ్లు విసిరారు. అప్పుడే ఆకస్మాతుగా వందేభరత్ ట్రైన్ వచ్చిందన్నారు. విసిరిన రాళు ట్రైన్ కు తగిలాయని ఒప్పున్నారన్నారు. నల్లగొండ రైల్వే స్టేషన్ వద్ద వందేభారత్ నిలిపి ఎస్ఐ పవన్ కుమార్ రెడ్డి ఇద్దరు మధ్యవర్తుల మధ్య పంచనామా నిర్వహించి అరెస్టు చేశామని ఆయన తెలిపారు. ఆయన వెంట హెడ్ కాన్సిటేబుల్ అశ్విన్ కుమార్ ఉన్నారు.

మహాధర్నాను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



నేడు గురుకుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై నిర్వహించేటటువంటి చలో హైదరాబాద్ మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షులు గనిమల్ల శ్రీరాములు అన్నారు. శుక్రవారం కొండమల్లేపల్లి పట్టణంలో గురుకుల ఉపాధ్యాయులతో కలిసి చలో హైదరాబాద్ మహాధర్నా కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని దీనికోసం హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద చేపట్టేటటువంటి మహాధర్నా కార్యక్రమాన్ని ప్రతి ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు చేపూరి సంజీవ్ కుమార్, గోన దేవకుమార్, నల్ల నరసింహ, కే మోహన్, బి వెంకట్, జాజిరెడ్డి, క్రాంతి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాలు

నవతెలంగాణ-చండూర్

చండూరు మున్సిపాలిటీ లో ,అంగన్వాడి సెంటర్లో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమమును శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్- సునీత ,కేదారి ,జగదీశ్వరి ,సునీత, అస్మా బేగం ,విజయనిర్మల ,సునీత, ఆయా- కృష్ణవేణి ,గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



చండూరు

తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని ఆలోపు పిఆర్సి జీవో 60 ప్రకారం 19 వేల కనీస వేతనాలు అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ. సలీం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తిప్పర్తి మండల కేంద్రంలో ఎంపీడీఓ ఆఫీస్ ముందు సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల 30వ రోజు సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. జీపీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మన్నెం బిక్షం, తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్, తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) మండల అధ్యక్ష, కార్యదర్శి కంచర్ల జానయ్య, పాలడుగు చంద్రయ్య, చిట్టిమళ్ళ బిక్షం, పీరయ్య వెంకటమ్మ ప్రమీల, బుజ్జమ్మ, మర్తమ్మ, యాదయ్య, ఎంకమ్మ, శ్రీనివాసచారి, అంజయ్య, లలాయ్య, సౌందర్య, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

చండూరు : తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని, ఆలోపు పిఆర్సి జీవో 60 ప్రకారం 19 వేల కనీస వేతనాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం సమ్మె 30 వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కార్మికులు ఉరితాలు వేసుకుని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం బొట్టు శివకుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ మొగుదాల వెంకటేశం, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల సైదులు, నాంపల్లి శంకర్, కృష్ణయ్య, వెంకటాచారి, కొండల్, నారపాక యాదయ్య, లక్ష్మయ్య, రాకేష్, మల్లేష్, ముత్తయ్య అబ్బయ్య, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర : గ్రామ పంచాయతి కార్మికుల డిమాండ్లు న్యాయమైనవని, ప్రభుత్వం వారి సమస్యలు పరిష్కరించాలని జేఏసీ మండల అధ్యక్షులు కూన్‌రెడ్డి మంగారెడ్డి అన్నారు. శుక్రవారంతో గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె 30వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వూర ప్రభాకర్, కృష్ణ, శ్రీనివాస్‌నాయక్, వేణు, వెంకటయ్య, శంకర్, లాలు, యేసు, రమణ, పాపమ్మ, గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

త్రిపురారం : గత 30 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు వారి సమస్య పరిష్కరించాలని పోరాటం చేస్తుంటే కనీసం రాష్ట్ర ప్రభుత్వం వారి వైపు కూడా చూడడం లేదని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దైద శ్రీను, కొప్పుల వెంకన్న అన్నారు. శుక్రవారం త్రిపురారం మండల కేంద్రంలో చేపడుతున్న గ్రామపంచాయతీ కార్మికులకు వారు మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిక్షం ,గ్రామ పంచాయతీ కార్మికుల జిల్లా అధ్యక్షులు పాలే సాంబయ్య, పడిసెల ముత్తమ్మ, మేకల సైదులు, నాగయ్య ,వెంకమ్మ ,సైదులు, జీపీ కార్మికులు పాల్గొన్నారు.

మునుగోడు : జీపీ కార్మికులు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం దున్నపోతుకు వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ మండల అధ్యక్షుడు రెడ్డిమల్ల యాదగిరి, కార్యదర్శి కంభంపాటి లక్ష్మయ్య, కొప్పోలు లింగయ్య, నందిపాటి జలంధర్, ఉపాధ్యక్షులు పందుల నరసింహ, ఎర్ర అరుణ, సంపూర్ణ, నూకల పెద్దమ్మ మేడి సుజాత, అండాలు, శివ, శంకర్, లింగస్వామి, ,శివరాణి, ఈశ్వరయ్య, యాదయ్య, దశరథ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : గత 30 రోజులుగా గ్రామపంచాయతీ కార్మికుల చేస్తున్న సమ్మె చేస్తున్న ప్రభుత్వం ఏమాత్రం స్పందించడం లేదని తక్షణమే ప్రభుత్వం జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య డిమాండ్ చేశారు. సోమవారం మర్రిగూడ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న జీపీ కార్మికుల సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు వట్టిపల్లి హనుమంతు, ఊరిపక్క లింగయ్య, మంజుల పోలేపల్లి రాములు, ఒంపు ముత్తమ్మ, జిల్లా అమృత, పోలే అంజమ్మ, సిల్వర్ మహేష్, మైలారం నరసింహ, చిలువేరు వెంకటయ్య, రాజు నాయక్, దుర్గమ్మ సిరిశాల రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : గ్రామపంచాయతీ సిబ్బందికి వేతనాలు పెంచి అర్హులైన వారిని కారోబార్, బిల్ కలెక్టర్‌గా, సహాయ కార్యదర్శులుగా నియమించాలి అని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం 30 రోజు కొనసాగింది. స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట జరుగుతున్న నిరవధిక సమ్మె పద్ధతుగా. శాపల్లి మాజీ సర్పంచ్ సిద్ధ గొని స్వామిగౌడ్ గ్రామపంచాయతీ కార్మికులకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కన్వీనర్ కొండ వెంకటయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఎం. నరసింహ, నార్కట్ పల్లి మండల అధ్యక్షులు మంద ఎల్లయ్య, సిఐటియు నాయకులు ఎండి. గౌసుద్దీన్ , చిక్కుల రమేష్, దండు లింగయ్య, బోడ గాలయ్య తదితరులు పాల్గొన్నారు.



'అవిశ్వాసంపై వెనక్కి తగ్గేదే లేదు'

నవతెలంగాణ-మర్రిగూడ

ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డిపై అవిశ్వాస తీర్మానాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నా నిర్ణయంపై వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని పలువురు అవిశ్వాస మద్దతు ఎంపీటీసీలు ఆరోపిస్తున్నారు. శుక్రవారం మర్రిగూడ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తమ్మడపల్లి ఎంపీటీసీ గండికోట రాజమణి హరికృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గత నాలుగు సంవత్సరాల కాల వ్యవధిలో ఎంపీపీ తమకు ఏనాడు నిధులు కేటాయించిన దాఖలాలు లేవని, పలుమార్లు తమకు వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టే వారని, కనీసం ముందస్తు సమాచారం కూడా ఇచ్చేవారు కాదన్నారు. గురువారం ఎంపీపీ నిర్వహించిన విలేకరుల సమావేశంలో కొందరు ఎంపీటీసీలు తమ స్వలాభం కోసమే అవిశ్వాస తీర్మానం పెట్టాలని కోరుతున్నట్టు చెప్పడం అతని విధేయతకే వదిలేస్తున్నామని ఆరోపించారు. ఎంపీపీ అవినీతి చిట్టాను ఆధారాలతో సహా నిరూపిస్తామన్నారు. అవిశ్వాసం పై వెనక్కి తగ్గేదే లేదని, అధికార పార్టీ లో గెలిచిన ఎంపీటీసీకి ఎంపీపీ పదవి దక్కేవరకు తమ ప్రయత్నాన్ని కొనసాగిస్తామని వెల్లడించారు.ఈ సమావేశంలో భీమనపల్లి ఎంపీటీసీ సిలువేరి విష్ణు, శివన్నగూడ ఎంపీటీసీ దాసరి మమత గోపాల్, లెంకలపల్లి ఎంపీటీసీ ఏర్పుల శ్రీశైలం,మర్రిగూడ ఎంపీటీసీ కట్కూరి వెంకటేశం,అంతంపేట ఎంపీటీసీ బంతిలాల్, కుదబక్షపల్లి ఎంపీటీసీ తుమ్మల వరప్రసాద్, మర్రిగూడ సర్పంచ్ నల్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



'చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పించాలి'

నవతెలంగాణ-మునుగోడు

జనాభా దామాషా ప్రకారం చట్ట సభల్లో బిసిలకు 50శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గండి చెర్వు వెంకన్నగౌడ్ డిమాండ్ చేశారు. గురువారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖని ఏర్పాటు చేయాలని, జాతీయ జనగణనలో బిసి కుల గణన చేపట్టాలని, బిసి ఉద్యోగులకు ప్రమోషన్ లలో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురగోని రాంబాబు, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గాదగోని మహేష్ కుమార్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాదగోని నరేందర్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు నేరటి మల్లేష్ యాదవ్ ,జిల్లా నాయకులు అక్కెనపల్లి సతీష్. తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు బీసీ స్కూల్ విద్యార్థి

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జున సాగర్ లోని బీసీ స్కూలుకు చెందిన సురేష్ ఇటీవల నల్గొండలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీలలో 400 మీటర్ల రన్నింగ్ విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనాడు. ఈనెల 7వ తేదీ హనుమకొండ లో నిర్వహించు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్నట్లు శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రజనీకాంత్ తెలిపారు.అనంతరం పాఠశాల సూపర్డెంట్ నరేందర్ రెడ్డి, పిడి జ్యోతి, పిఈటి నరసింహ, జానకిరామ్ తదితరులు విద్యార్థిని అభినందించారు.

ఎస్ఐ రమేష్‌కు సన్మానం

నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర మండలం నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన అజ్మీర రమేష్ నాయక్‌ను ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో గిరిజన సంఘ నాయకులు, స్థానిక సర్పంచులు, వార్డు మెంబర్లు, గ్రామశాఖ అధ్యక్షులు, సంఘ నాయకులు శుక్రవారం కలిసి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రమావత్ రవినాయక్, సర్పంచులు విజయబాలవర్ధిరాజు, గేమియానాయక్, తండ సర్పంచ్ సభావత్ నరేష్ నాయక్, మాజీ సర్పంచ్ దుబ్బ రవి, మాజీ ఎంపీటీసీ బుడిజపాక లక్ష్మయ్య, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు బాణావత్ శ్రీను నాయక్, నాగార్జునసాగర్ నియోజకవర్గం గౌడ సంఘం ఉపాధ్యక్షులు బాలగోని ఎల్లయ్యగౌడ్, ఉప సర్పంచ్ బొడ్డుపల్లి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

పలు కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-చిట్యాలటౌన్



ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వాసా శేఖరమ్మ కుటుంబ సభ్యులు వాసా విద్యాసాగర్, వాసా రామ్మోహన్‌లను మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం శుక్రవారం పరామర్శించారు. శేఖరమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నమస్తే తెలంగాణ విలేకరి భుస్సా శ్రీనివాసులు ను పరామర్శించి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల కోట లక్ష్మమ్మ మరణించగా ఆమె కుమారుడు కోట రాంబాబును పరామర్శించారు. ఆయన వెంట మాజీ మార్కెట్ చైర్మెన్ కాటం వెంకన్న, మాజీ ఎంపీటీసీ ఎద్దులపూరి కృష్ణ, బట్టు ఐలేష్ ఏర్పుల పరమేష్, నూతి అశోక్, జిట్టా బిక్షం, అల్లే శ్రీహరి, చిత్రగంటి శ్రీను,ఉప్పలపల్లి సైదులు, కొసనంఅశోక్, జంపాల వెంకన్న, సల్ల రాజు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-నకిరేకల్



ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో భాగంగా శుక్రవారం నకిరేకల్ పట్టణంలోని మూసి రోడ్డులో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేసే పథకాలు రైతులకు 2 లక్షల రుణ మాఫీ, ఆడ బిడ్డలకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇంటికి 5 లక్షల సహాయం అర్హులైన వారందరికీ రూ.4వేలు ప్రతి నెల చేయూత పింఛన్, మొదటి ఏడాది 2 లక్షల ఉద్యోగాల భర్తీ, మహిళలకు ఆర్టీసి బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కరోనాలో కష్టపడి పనిచేస్తే అరెస్టులే మాకు బహుమానమా?

అరెస్ట్ అయినా రెండో ఏఎన్ఎంల ఆవేదన

నవతెలంగాణ-చండూర్

కరోనా కష్టకాలంలో ప్రజల ప్రాణాలు నిలపటానికి మా ప్రాణాలను ఎదురు వడ్డీ కష్టపడిన మాకు తెలంగాణ ప్రభుత్వం అరెస్టులను బహుమానంగా ఇచ్చిందని మండలంలోని సెకండ్ ఏఎన్ఎంలు ఆవేదన వ్యక్తం చేశారు. రెండవ ఏఎన్ఎం లందరినీ భేషరతుగా రెగ్యురేషన్ చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శాంతియుతంగా చేస్తూ శుక్రవారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళుతున్న తమను తెల్లవారుజామునే అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ తరలించటం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో నరపాక సుజాత,కవిత, సౌజన్య, ముబీన తదితరులు పాల్గొన్నారు. ఏఎన్ఎంలో పోరాటానికి ఏఐటీయూసీ ఎల్లప్పుడూ మద్దతు ఉంటుందని ఏఐటీయూసీ జిల్లా మాజీ అధ్యక్షుడు నలపరాజు సతీష్ కుమార్, మండల అధ్యక్షుడు దోటి వెంకన్న తెలిపారు.

కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలి

నవతెలంగాణ-దేవరకొండ

రాబోయే ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నేతలు సైనికులుగా పనిచేసి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవాలని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే బాలునాయక్ యూవజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి ఖాలీద్ అహ్మద్ అన్నారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలో జరిగిన యూవజన కాంగ్రెస్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రేపటి నుంచి యువజన కాంగ్రెస్ శ్రేణులు ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేసే అభివృద్ధి కార్యక్రమాలనుప్రజలకు వివరించాలని కోరారు.ఈ సమావేశంలో నల్గొండ జిల్లా అధ్యక్షులు గౌని రాజరమేష్ యాదవ్.పీసీసీ సభ్యులు జలా నర్సింహారెడ్డి, వెంకటేశ్వర రావు, శ్రీధర్ రెడ్డి, యూవజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలతోనే పిల్లలకు ఆరోగ్యం

నవతెలంగాణ-మిర్యాలగూడ

తల్లిపాలే పిల్లలకు ఆరోగ్యంమని అంగన్వాడీ టీచర్లు షబానా బేగం, జ్యోతి అన్నారు. మిర్యాలగూడ, అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలో ఎన్ఎస్‌పీ సెక్టార్, అశోక్ నగర్ 1-1 అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిశువు పుట్టగానే గంటలోపు కచ్చితంగా ముర్రుపాలు త్రాగించాలన్నారు. ఆ పాలలో వ్యాధినిరోధక శక్తి లభిస్తుందన్నారు. పిల్లలకు ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశాలు, అంగన్వాడీ ఆయాలు, బాలింతలు పాల్గొన్నారు.

పల్లె దవాఖాన మంజూరు చేయాలి

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ మండలం తాటికోల్ గ్రామానికి పల్లె దవాఖాన మంజూరు చేయాలని మంత్రి హరీశ్‌రావును దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ కోరారు. శుక్రవారం మంత్రి హరీశ్‌రావుకు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ వినతిపత్రం అందజేశారు. మంజూరు చేస్తానని మంత్రి హరీశ్‌రావు హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఆయన వెంట జడ్పీటీసీ సలహాదారుడు మారుపాకుల సురేష్‌గౌడ్, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్ తదితరులు పాల్గొన్నారు.





రాహుల్ గాంధీపై సుప్రీంకోర్టు స్టే పట్ల హర్షం

నవతెలంగాణ-మిర్యాలగూడ

రాహుల్ గాంధీ గారి పై ఆసత్య ఆరోపణలు చేస్తూ కేంద్ర ప్రభుత్వం వేసిన కేసుపై సుప్రీంకోర్టులో స్టే వచ్చినందుకు పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్ చౌరస్తాలో బాణాసంచాను కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు మాట్లాడుతూ సుప్రీంకోర్టు నిజాయితీ పరులను గుర్తిస్తుందని అందుకే రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టు పార్లమెంటు సమావేశాలకు హాజరుకోవటానికి అనుమతిని ఇచ్చిందని చెప్పారు. పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో స్టే రావడం చాలా సంతోషించదగ్గ విషయమని నిజాయితీపరులకు ఎక్కడైనా న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మడబోయిన అర్జున్, జిల్లా ఎంపీటీసీల ఫోరం ప్రధాన కార్యదర్శి బెజ్జం సాయి, అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు ఆజార్, కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, గంధం రామకృష్ణ, క్రికెటర్ జానీ, నాయకులు మస్తాన్, పర్వేజ్ ఖాన్, శ్యాంసుందర్ రెడ్డి, దైదగిరి, పసుపులేటి శేఖర్ సతీష్ నాయుడు, సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

సెకండ్ ఏఎన్ఎంలు హౌస్ అరెస్టు

నవతెలంగాణ-పెద్దవూర

ప్రజలకు వైద్య సేవలందిస్తున్న ఎన్‌హెచ్ఎం స్కీంలో పని చేసే సెకండ్ ఏఎన్ఎంల సమస్యల సాధన కోసం హైదరాబాద్ ధర్నాకు వెళుతున్న సెకండ్ ఏఎన్ఎంలను శుక్రవారం పోలీసులు హౌస్ అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మండల ఎఎన్ఎంల సంఘం మండల అధ్యక్షురాలు వెంకటమ్మ మాట్లాడారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ధర్నాకు వెళుతున్న వారిని అరెస్టు చేయడం అన్యాయం అన్నారు. సమస్యలను పరిష్కరించే వరకు విదులను బహిష్కరిస్తున్నామని తెలిపారు.



50 కేజీల బియ్యం అందజేత

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని చిన్న తుమ్మల గూడెం వాస్తవ్యులు వాస్కుల భాస్కర్ తండ్రి అనారోగ్య కారణం తో మృతి చెందగా వారి కుటుంబానికి దళిత సంఘర్షణ సమితి , బహుజన సాహిత్య అకాడమీ మహారాష్ట్ర అధ్యక్షులు, బీఆర్ఎస్ ముంబయి నాయకులు దేవానంద్ నగెళ్ళ ఆర్థిక సహాయం తో 50కిలోల బియ్యం దళిత సంఘర్షణ సమితి మహారాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొలిమేర దశరథ అధ్వర్యంలో శుక్రవారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘర్షణ సమితి చిట్యాల మండల నాయకులు కురుపటి రాజు ,రామన్న పేట డి ఎస్ ఎస్ మండల నాయకులు కొండ గడపా చింటు తదితరులు పాల్గొన్నారు.

యాదవ యుద్ధభేరి సభను విజయవంతం చేయాలి

యాదవ విద్యావంతుల వేదిక కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



నార్కట్‌పల్లి పట్టణంలో ఆగస్టు 13న నిర్వహించే యాదవ యుద్ధభేరి సభను విజయవంతం చేయాలని యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర కోఆర్డినేటర్ నోముల సైదులు యాదవ్, రాష్ట్ర కార్యదర్శి నోముల శేషు యాదవ్, జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు మేకల యాదన్నయాదవ్ సంయుక్తంగా పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో గురువారం రాత్రి నిర్వహించిన మండల యాదవ సంఘం, యాదవ విద్యావంతుల వేదిక కమిటీలను ఎన్నికల కార్యక్రమంలో వారు పాల్గొన్నారు.

యాదవ, విద్యావంతుల వేదిక కమిటీ ఎన్నిక

యాదవ సంఘం, యాదవ విద్యావంతుల వేదిక మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా మట్టిపల్లి శ్రీనుయాదవ్, మండల ప్రధాన కార్యదర్శిగా గుర్రం సత్యంయాదవ్, మండల ఉపాధ్యక్షులుగా మేడబోయిన నాగ రాజ్ యాదవ్, సోమనబోయిన సురేష్ యాదవ్ మండల సహాయ కార్యదర్శిలుగా మేడబోయిన కళ్యాణ్‌యాదవ్, తిరుగుడు యాదయ్యయాదవ్, మండల కమిటీ సభ్యులుగా కృష్ణ యాదవ్ నడింపల్లి చొక్కాయ్య యాదవ్ తదితరులు ఎన్నికయ్యారు. ఈ సంఘాలకు మండల గౌరవ అధ్యక్షుడిగా దూదిమెట్ల సత్తయ్యయాదవ్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జనిగే కనకయ్య యాదవ్, ఇట్టబోయిన మహేష్ యాదవ్ , బొబ్బిలి గిరి యాదవ్ ,దుబ్బాక రామ్ మల్లేష్ యాదవ్, మేడబోయిన శ్రీనివాస్‌యాదవ్, కొండపాక గూడెం సర్పంచ్ కొమ్మనబోయిన మల్లేష్ యాదవ్, నూకల జలంధర్ యాదవ్, నడింపల్లి వెంకన్నయాదవ్, నడింపల్లి వెంకటేశ్వర్లుయాదవ్, నడింపల్లి నరేష్‌యాదవ్, తరాల శ్రీశైలంయాదవ్, ముద్రబోయిన మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన మందడి నాగార్జునరెడ్డిని శుక్రవారం నాయీ బ్రాహ్మణసేవా కమిటీ ఆధ్వర్యంలో గజమాల,శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా నాగార్జున్‌రెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ చట్టం ప్రకారం తమపరిధిలోని సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు.ప్రజలు నిర్భయంగా తమ సమస్యలను తెలియజేయవచ్చున్నారు.ఈ కార్యక్రమంలో నాయీబ్రాహ్మణ సేవాసంఘం అధ్యక్షుడు దూదిపాల సురేష్,కార్యదర్శి కొంగరి హనుమంతరావు, గౌరవాధ్యక్షుడు ఉపేందర్, పిల్లుట్ల రవి, సంఘం మాజీ అధ్యక్షుడు సుతారి శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వరద బాధితులను ఆదుకోవాలి

నవతెలంగాణ-నాంపల్లి

వరద బాధితులను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ(ఎం) నాంపల్లి మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నాంపల్లి మండల కేంద్రంలో వరద బాధితుల కోసం విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జాతీయ విపత్తు నిధులు విడుదల అయ్యేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. వరద బాధితులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కోమ్ము లక్ష్మయ్య, వాసిపాక ముత్తిలింగం, సైదులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

తాము ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం కార్మికులు భిక్షాటన చేసి నిరసన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మంద అనుకు బుచ్చయ్య, శ్రీనివాస్ రెడ్డి, శివ, జానీ, సతీష్, మట్టయ్య, కోటయ్య, శ్రీను, సైదులు, లింగచారి, సత్యనారాయణ, శోభన్, గంజి, బిక్షం తదితరులు పాల్గొన్నారు.